కర్నూలు | నంద్యాల
వార్త
19 నవంబర్, 2024 మంగళవారం పేజీలు 4

# ఏపీకి తరలివచ్చేందుకు కంపెనీలు ఆసక్తిగా ఉన్నాయి

**- పారిశ్రామిక పార్కుల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం : మంత్రి టీజీ భరత్**



**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 18, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో పారిశ్రామిక పార్కుల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. శాసన సభలో యార్లగడ్డ వెంకటరావు అడిగిన ప్రశ్నలకు మంత్రి టీజీ భరత్ సమాధానం ఇచ్చారు. కృష్ణాజిల్లా బాపులపాడు మండలం మల్లపల్లిలో 1360 ఎకరాల్లో మోడల్ ఇండస్ట్రీయల్ పార్కు మరియు 100 ఎకరాల్లో మెగా ఫుడ్ పార్కు మరియు స్టేట్ ఫుడ్ పార్కును ఏర్పాటు కోసం ఏపీఐఐసి భూమిని సేకరించడమైందన్నారు. మల్లపల్లి పారిశ్రామిక పార్కులో భూ వివాదాలు లేని ప్రాంతాల్లో బిటి రోడ్లు, సిసి డ్రైన్లు వీధి దీపాలు, వంటి మౌలిక సదుపాయాలు ఏపీఐఐసి కల్పించిందన్నారు. గత ప్రభుత వ్యంలో ఏపీ నుండి వెళ్లిపోయిన అశోక్ లేలాండ్ మళ్లీ రాష్ట్రానికి రావడంతో పాటు ఉన్న కంపెనీ మరింత విస్తరించే దిశలో ఉందన్నారు. ఇతర కంపెనీలు కూడ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. మల్లపల్లి పారిశ్రామిక పార్కులో 9 పెద్ద కంపెనీలు రావడం జరిగిందన్నారు. పోలీస్ అవుట్‌పోస్టు ఫైర్‌స్టేషన్‌కు చర్యలు తీసుకొని పూర్తిచేస్తామన్నారు. ఇక పారిశ్రామిక పార్కుల్లో భూ వివాదాలు పరిష్కరించేందుకు లీగల్ ఫర్మ్ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

## శ్రీశైలం నూతన ఈఓగా.. భాధ్యతల స్వీకరణ

**శ్రీశైలం ప్రాజెక్టు, నవంబర్18, ప్రబాతవార్త**
శ్రీశైలదేవస్థానం నూతన కార్యనిర్వహాణాదికారిగా ఎస్.ఎస్. చంద్రశేఖర్ అజాద్ సోమవారంనాడు పరిపాలనభవనములో అధికార భాధ్యతలను స్వీకరించారు. శ్రీశైలదేవస్థానంకు మరో మారు ఈయన 69వ ఈఓగా భాధ్యతలను చేపట్టారు. 2013 వ సంవత్సరంలో 62 వ ఈఓ గా విధులను నిర్వరించడం జరిగింది. కాగా ముందుగా ఆలయంలో శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్బంగా పలువురు విభాగాధిపతులు, సిబ్బంది నూతన కార్యనిర్వహణాది కారివారికి శుభాభినందనలు తెలిపారు. అనంతరం కార్యనిర్వహణాదికారి మాట్లాడుతూ శ్రీస్వామిఅమ్మవార్ల అనుగ్రహంతో తనకు ఈఓ గా భాధ్యతల నిర్వహించే అవకాశం అబించిందన్నారు. ఏపి ముఖ్యమంత్రి, దేవదాయశాఖమంత్రి, నియోజకవర్గం ఏమ్మెల్యే శ్రీశైలక్షేత్రాన్ని తిరుమల తిరుపతి తరహాలో మరింతగా అబివృద్ధి చేయాలనే ప్రగాడ సంకల్పంతో ఉన్నారన్నారు. అందరి సహకారంతో దేవస్థానం అబివృద్ధికి తన వంతు కృషి చేయడం జరుగుతుంది అన్నారు. ముఖ్యంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ ఆగమశాస్త్రాలను అనుసరించి సంప్రదాయబద్ధంగా నిర్వహింపజేసేందుకు అర్చకస్వాములు, వేదపండితుల సహకారంతో కృషి చేయడం జరుగుతుందని వ్యాక్యనించారు. అదే విధంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా వారికి సౌకర్యవంతమైన దర్శనాలు కల్పించేందుకు అవసరమైన అన్నీ చర్యలు తీసుకుంటామన్నారు. సిబ్బంది అంతా కూడా జవాబుదారితనంతో, పారదర్శకంగా విధులు నిర్వహిస్తూ దేవస్థానం అబివృద్ధికి పాటుపడాలన్నారు.



# భక్త జనసందోహంతో కిక్కిరిసిన.. శ్రీశైలక్షేత్రం..!

కార్తికమాసంలో మూడవ సోమవారంనాడు భక్తులు వేకువజాము నుండే అధిక సంఖ్యాలో ఆలయాన్ని సందర్శించారు. క్షేత్రంలో భక్తజనసంధోహంతో పురవీదులన్ని కిక్కిరిసిపోయాయి. భక్తులు వేకువజాము నుండే అధిక సంఖ్యాలో ఆలయాన్ని సందర్శించారు. అలాగే వేకువజాము నుంచే భక్తులు పాతళగంగలో పుణ్యస్నానాలాచరించు కోని శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనార్థమై ఆలయానికి చేరుకున్నారు. శ్రీశైలం మహపుణ్య క్షేత్రం కార్తికశోభతో కళకళలాడింది. ఆలయ గంగందర మండపం వద్ద కార్తిక దీపాలని వెలిగిస్తూ భక్తి శ్రద్దలతో తమను చల్లాగా చూడు స్వామి అంటూ మల్లన్న స్వామిని మనసార వేడుకుంటున్నారు.





**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్18, ప్రభాతవార్త**
కార్తికమాసంలో ప్రభుత్వ సెలవుదినాలు, కార్తిక సోమవారాలు మరియు కార్తికపౌర్ణమి రోజులలో భక్తులు అధిక సంఖ్యాలో క్షేత్రానికి చేరుకోవడం జరిగింది. భక్తులందరు సంతృప్తికరంగా శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా దర్శన ఏర్పాట్లు చేయడం జరిగింది.

**సిబ్బందికి ప్రత్యేక విధులు:** భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా సదుపాయాలను కల్పించేందుకై దేవస్థానం పర్యవేక్షకులకు, ఇతర సిబ్బందికి ప్రత్యేక విధులను కేటాయించడం జరిగింది.

**దర్శనం ఏర్పాట్లు:** వేకువజామున గం.3.00లకు ఆలయ ద్వారాలు తెరచి, ప్రాతకాల పూజల అనంతరం వేకువజామున గం.4.30ల నుంచి సాయంకాలం గం.4.00ల వరకు దర్శనాలు కల్పించబడుతున్నాయి. అదే విధంగా తిరిగి సాయంత్రం గం.5.30ల నుంచి రాత్రి గం.11.00ల వరకు దర్శనాలు కొనసాగాయి. ఈ రద్ది రోజులల్లో భక్తులకు స్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించ బడుతుంది. అదే విధంగా రద్దిరోజులలో గర్బాలయ అభిషేకాలు పూర్తిగా నిలుపుదల చేయబడుతాయి. రెండు విడతలుగా రుద్రహోమం, మృత్యుం జయహోమం జరిపించబడుతున్నాయి. గర్బాలయ ఆర్జిత అభిషేకాలు, సామూహిక ఆర్జిత అభిషేకాలు నిలుపుదల చేయబడ్డాయి. భక్తుల సౌకర్యార్థం శ్రీస్వామిఅమ్మవార్ల అలంకార దర్శనం మాత్రమే అవకాశం కల్పించబడింది. అదే విధంగా కార్తికమాస రద్దిరోజులలో అనగా శని, ఆది, సోమవారాలు శుద్ధఏకాదశి, కార్తిక పూర్ణిమ మొదలైన రోజులలో కార్తికమాసంలో మొత్తం 16 రోజులు (భక్తులరద్ది అధికంగా ఉండే రోజులు) శ్రీస్వామివార్ల స్పర్శదర్శనం కూడా నిలుపుదల చేసి శ్రీస్వామివార్ల అలంకార దర్శనం మాత్రమే కల్పించబడింది. కాగా సాధరణ రోజులలో రోజుకు మూడు విడతలుగా సామూహిక ఆరి జ్ఞత అభిషేకములకు, శ్రీస్వామివారి స్పర్శదర్శననానికి వీలు కల్పించబడుతుంది.

**క్యూలైన్లలో అల్పాహారం:-** కార్తికమాసంతా క్యూకాంప్లేక్స్ లో వేచిఉండే భక్తులకు నిరంతరం అల్పాహారం మరియు మంచినీరు అందజేయబడుతున్నాయి.

**కార్తికదీపోత్సవం:** భక్తులు కార్తికదీపారాధన చేసుకునేందుకు వీలుగా ఆలయ ఉత్తరమాడ శివవీది మరియు గంగాధరమండపం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది.

**అన్నప్రసాద వితరణ:-** భక్తులకు అన్నదాన భవనములో ఉదయం 10.30 నుండి అన్నప్రసాదాల వితరణ చేయబడుతున్నాయి. అలాగే సాయంత్రం గం.6.30ల నుంచి భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేయబడుతుంది.

**లడ్డుప్రసాదాలు:** కార్తికమాసంలో వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైన సంఖ్యాలో లడ్డు ప్రసాదాలు సిద్ధం చేయబడ్డాయి.

## చట్టపరంగా న్యాయం .. ఎస్పీ బిందు మాధవ్



**కర్నూలు నవంబర్ 18 ప్రభాతవార్త :**
కర్నూలు, కోత్తపేట కర్నూల్ టు టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న జిల్లా ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో బిందు మాధవ్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 90 ఫిర్యాదులు వచ్చాయి.

## శివాలయంలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే

**వెల్దుర్తి, నవంబర్18, ప్రభాతవార్త**
మండలంలోని చెరుకులపాడు గ్రామ శివాలయంలో సోమవారం పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. కార్తీకమాస 3వ సోమ వారం కావడంతో ఆమె శివునికి పుష్పా లంకరణ, పాలాభిషేకం, పూజలు జరిపిం చారు. ఆ పరమేశ్వరుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవనం సాగించాలని వేడుకున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో కంగాటి వాసంతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## దక్షిణకాశీలో.. భక్తుల సందడి..!

- భక్తులతో కిటకిటలాడిన ఆలయం
- దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు చేసిన మహిళలు
- పంచమి కోనేరుల వద్ద భక్తుల సందడి
- పాలకేశ్వరస్వామి వద్ద పంచామృతాభిషేకం



**గడివేముల, నవంబర్18, ప్రభాతవార్త;**
గడివేముల మండలంలోని గడిగరేవుల గ్రామ సమీపంలో గల ఎర్ర కనుమ కొండల్లో దక్షిణకాశీగా పేరు పొందిన శ్రీ దుర్గా భోగేశ్వరాలయంలో స్వయంభూగా వెలిసిన దుర్గా సమేత భోగేశ్వం స్వామికి కార్తీక సోమవారం కావడంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామున నాలుగు గంటల నుంచి ఆలయ ప్రధాన అర్చకులు శ్యాంసుంద రశర్మ, అర్చకులు గిరిధర్‌శర్మలు పంచామృ తాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గా సమేత భోగేశ్వరస్వామి ఆలయం వద్ద అర్చకులు గిరిధర్ధర్మ దుర్గా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. పాలకేశ్వరస్వామికి



పంచామృతాభిషేకం నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అన్నసత్రం కాశిరెడ్డి నాయన అన్న సత్రంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. విచ్చేసిన భక్తులు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో ఎల్.రామానుజన్‌శర్మ తగిన ఏర్పాట్లు చేశారు. గడివేముల ఎస్ఐ సిసి.నాగార్జునరెడ్డి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది రమణ, భక్తులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను గడువు లోపు పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, నవంబర్ 18, ప్రభాతవార్త :**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను జాప్యం లేకుండా గడువు లోపు నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతులను కలెక్టర్ స్వీకరించారు.. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారాల పై అధికారులతో సమీక్షించారు.. పి జి ఆర్ ఎస్ వెబ్సైట్ లో వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని ఆదేశించామని, అయినప్పటికీ ఇంకా 9 అర్జీలను రెవెన్యూ, పోలీస్, అటవీ శాఖ, చేనేత జౌళి శాఖ, రిజిస్ట్రేషన్, డిఎస్డిఓ , సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు చూడలేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత శాఖల లాగిన్ లలో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని కలెక్టర్ ఆదేశించారు. రీ ఓపెన్ కేసులు 25 పెండింగ్ లో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. సిఎం గ్రీవెన్స్ కు సంబంధించి 16 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని వీటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ జిల్లాలో రీ సర్వే కు సంబంధించి గ్రామ సభలు అన్నిటినీ పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు.. ఇందుకు సంబంధించి అర్జీలు చాలా వచ్చాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ తహసిల్దార్ లను ఆదేశించారు.



# ప్రజా సమస్యలను నాణ్యతతో పరిష్కరించండి

**- పిజిఆర్ఏస్‌కు 183 ధరఖాస్తులు**
**- జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా**



**నంద్యాల, నవంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధిః**
ప్రజా ఫిర్యాదులను నాణ్యతతో నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించేందుకు జిల్లా అధికారులు ప్రతే్యక శ్రద్ద తీసుకోవాలని జిల్లా కలెక్టరు జి రాజకుమారి అదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా నలుమూలల నుండివచి్చన ప్రజల ఆర్జీలు సీ్వకరించారు. జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, ఆర్డీఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిలా్ల కలెక్టరు మాట్లాడుతూ ప్రజా సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి నాణ్యతతో నిర్ణిత కాల వ్యవధిలో పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ద చూపాలని అధికారులను అదేశించారు. ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి ఇప్పటి వరకు 4480 ధరఖాస్తుల్లో 3918 పరిష్కరించామని ఇంకా పెండింగ్‌లో ఉన్న కాల వ్యవధిలో పరిష్కరించాల్సిన 540 ధరఖాసు్తలను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అదికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి సోమవారం వచ్చిన ఫిర్యాదులు శనివారంలోపు పరిష్కరించాలన్నారు. గత వారం 10 ప్రజా ఫిర్యాదులను వెబ్‌సైట్‌లో చూడలేకపోవడానికి గల కారణాలేంటని కలెక్టర్ ప్రశ్నించారు. సిఎంఓ కార్యాలయ ఫిర్యాదుల కూడ పెండింగ్‌లో ఉండకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ఆడిట్ కూడ 98 శాతం రావాలని కలెక్టరు సూచించారు. అధ్వానరీతిలో రెడ్రెస్ చేసిన ఆళ్లగడ్డ, పాణ్యం తహశీల్దార్‌లకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని డిఆర్వోను కలెక్టరు ఆదేశించారు. ఏపీ సేవా సర్వీసులలో 865 ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని సంబంధిత అదికారులు ప్రత్యేక దృష్టి సారించి క్లియర్ చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు జూపాడుబంగ్లా మండలం 80 బన్నూర్గురరామ వాస్తవ్యుడు ప్రభాకర్ గ్రామపొలిమేరలో తనకు సర్వేనం.455/8 మరియు 105లో భూమి ఉన్నదని మ్యుటేషన్ చేసి ఇవ్వాలని కోరుతూ ధరఖాస్తు చేసున్నారు. ఇంకా ఈకార్యక్రమంలో 183 మంది ఆర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌కు ఆర్జీలు సమర్పించారు. ఈసమస్యలను వితిన్ ఎస్ఎల్ఏలోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎండార్స్ చేస్తు జిల్లా కలెక్టర్ అదేశాలు జారీచేశారు.

## ప్రజాసమస్యలను వేగవంతంగా పరిష్కరించండి



**ఆదోని, నవంబరు 18, ప్రభాతవార్త :** ప్రజాసమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అన్నారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం-పిజిఆర్ఎస్‌లో సబ్ కలెక్టర్ పాల్గొని డివిజన్‌లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి అర్జీలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువులోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్తితుల్లో సమస్యలను బియాండ్ ఎస్ఎల్‌లోకి వెళ్లకుండ చూడాలన్నారు. అనంతరం ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి కె వసుంధర, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్స్ శ్రీనివాసరాజు, వేణుసూర్య, డిఎల్‌డిపిఓ నూర్జహాన్, డిఎల్‌డిఓ ప్రభాకర్‌రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి, గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, ఆర్అండ్‌బి డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యంపై.. పోలీసుల పంజా

**- భారీగా అక్రమ మద్యం పట్టివేత.. - మద్యం తరలింపును ఎక్కడిక్కడే పట్టివేత..**
**- 42 బాక్సులు.. 4,320 కర్ణాటక బాటిళ్లు స్వాధీనం..**

**కోసిగి, నవంబరు 18, ప్రభాతవార్త**
కోసిగిలో ప్రభుత్వ మద్యం దుకాణాలు ఏర్పాటు చేసినప్పటికి అక్రమ మద్యం విచ్చల విడిగా రహస్యంగా కోసిగికి తరలింపుపై పోలీసులు గట్టి నిఘా వేసి అక్రమార్కులపై పంజా విసరారు.. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో ప్రభుత్వ ధరలకే మద్యంను విక్రయిస్తున్న పుటికీ అక్రమ మద్యందారులునిలువుగా సంపాదనకు అలవాటు పడ్డారు.. దీంతో కర్ణాటక నుండి అతి తక్కువ ధరకు మద్యంను తీసుకొచ్చి కోసిగి పరిసర ప్రాంతాల్లో రహస్యంగావిక్రయిస్తూ సొమ్ము చేసుకుంటుండడంతో ఇది పోలీసులకు సవాలుగా మారింది.. దీనికి తోడు పోలీసు అధికారులు సైతం కోసిగి మండలంపైప్రత్యేక నిఘాను ఉంచారు.. దీంతో కోసిగి పోలీసులు అప్రమత్తమై సిఐ మంజునాథ్ నేతృత్వంలో ఎస్ఐ చంద్రమోహన్ సిబ్బందిని అలర్ట్ చేసారు.. ఇందులో భాగంగానే సోమవారం కోసిగి మండల పరిదిలోని పల్లెపాడు గ్రామం సీఎస్ఐ చర్చి వద్ద అనుమానంగా వస్తున్న ఇండిగో కారు(నెం. కెఎ0334)ను వెంబడించగా అందులో ఉన్న ముగ్గురులో ఇద్దరు పరారు అయ్యారు.. వెంటనే కారును తనిఖీ చేయగా ఇందులో కర్ణాటకు చెందినఅక్రమ మద్యం 21 బాక్సులు ఉండడంతో దానిలో సుమారు 2,016 టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.. అంతేకాక వీటికి సంబందించినరచ్చుమర్రి గ్రామానికి చెందిన రాము అనే వ్యక్తిని అరెస్ట్ చేసి కారును స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.. అలాగే కోసిగి మండల పరిదిలోనికందుకూరు గ్రామ మలుపు వద్ద రెండు ద్విచక్రవాహనాలపై ఇద్దరు అక్రమ కర్ణాటక మద్యంను తరలిస్తుండగా వారిపై కూడా దాడి చేయడం జరిగింది.. ఈ ద్విచక్రవాహనాలపై 24 కర్ణాటక అక్రమ మద్యం బాక్సులను తరలిస్తుండా పట్టుకున్నారు.. వీటిలో సుమారు 2,304 కర్ణాటక టెట్రాప్యాకెట్లు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.. దీనికి సంబందించిన ద్విచక్రవాహనదారులైన కందుకూరు గ్రామానికి చెందిన అంజినయ్య, కరణి గ్రామానికి చెందిన రామాంజిలను అదుపులోకి తీసుకుని రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకుని ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు సిఐ మంజూనాథ్ తెలిపారు.. దీంతో రెండు కేసులకు సంబందించి 42 బాక్సులకు గానూ 4,320 ఒరిజినల్ ఛాయిస్ విస్కీ బాటిళ్లను స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు.. ఈ మేరకు రెండు సంఘటనలకు సంబందించి ముగ్గురుపై కేసు నమోదు చేసి ఒక ఇండిగో కారు, రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు పంపినట్లు సిఐ తెలిపారు.. ఈ సందర్భంగా సిఐ మంజునాథ్, ఎస్ఐ చంద్రమోహన్‌లు మాట్లాడుతూ ఎక్కడైన అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు తెలిస్తే తమకు సమాచారం అందించాలని, అట్టి వారిపై శాఖ పరమైనచర్యలు తీసుకుంటామన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.. ఈ అక్రమ మద్యం రవాణాపై తమకుసమాచారం అందించిన వారికి వీలైతే బహుమతులను కూడా అందిస్తామన్నారు.. ఈ దాడుల్లో కోసిగి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## 38వ సారి పాదయాత్రగా శ్రీశైలం చేరుకున్న గని భక్తులు

**గడివేముల, నవంబర్18, ప్రభాతవార్త;**
గడివేముల మండలంలోని గని గ్రామానికి చెందిన భక్తులు 38వ సారి కాలినడకన బయలుదేరి శ్రీశైలంకు చేరుకున్నారు. ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో కాలినడకన శ్రీశైలంకు చేరుకుని స్వామి, అమ్మవార్లను దర్శించుకోవడం, ఈ పాదయాత్రలో పాల్గొన్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దారి వెంట భోజన వసతి, పాదయాత్ర కమిటీ వారు ఏర్పాటు చేశారు. పాదయాత్రలో పాల్గొన్న భక్తుల సౌకర్యాలు, తగు ఏర్పాట్లను గని ప్రతాపరెడ్డి, వై.శివప్ప, నల్లల ప్రభాకర్‌రెడ్డి, నీళ్ల శరబయ్య తదితరులు పర్యవేక్షించారు. పాదయాత్రలో పాల్గొన్న భక్తులకు కమిటీ వారు ధన్యవాదాలు తెలియజేశారు.



## ఎస్సీ వర్గీకరణ చేయడం సహేతుకం కాదు

**– కేడం సుబ్బరాయుడు**

**బనగానపల్లె, నవంబర్18, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ కోసం ఏకసభ్య కమిషన్ వేయడం తగదని మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్య క్షులు కేడం సుబ్బారెడి అన్నారు. సోమవారం ఎసీ వర్గీకరణకు వ్యతిరేకంగా పట్టణంలో కేడం సుబ్బారాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలలు మరియు మాదిగల రెండు కులాలు ఎంతో బాగా కలిసి బతుకున్న కుటుంబాల పై కేవలం రాజకీయ లబ్ధి కోసం రెండు కులాల మధ్య చిచ్చుపెట్టడం కరెక్ట్ కాదన్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలు మాలలకు వర్గీకరణ పేరు అన్యాయం చేస్తున్నాయని ఆయన అన్నారు. ఎస్సీ రిజర్వేషన్‌లో ప్రస్తుతం ఉన్న యథా స్థితిని ఇలాగే కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాసిన రాజా ్యంగంను ఎవరికి నచ్చినట్లు వారు మార్చుకోకూడదని అది రాజ్యాంగ సూ ్ఫర్తిని దెబ్బతీస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు సభ్యులు చిన్న రాముడు, శిఖామణి, భాస్కర్, ప్రసాద్, ఉసేని, రాజు, జేమ్స్, మాదాన్న, విశ్వం, కృష్ణ, నల్ల ఓబన్న తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమాన్ని మరిచిన సీఎం చంద్రబాబు నాయుడు

**హోళగుంద, నవంబర్18, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల సంక్షేమాన్ని మరిచారని హోళగుంద సీపీఐ మండల కార్యదర్శి బి.మారెప ్ప అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు పట్టణ ప్రాంతాల్లో 2సెంట్లు, గ్రామాల్లో 3సెంట్ల ఇంటి స్థలం ఇవ్వాలని, ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు మంజూరు చేయాలని, ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని, పేదలు నివసించే కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. భారత కమూ ్యనిస్ట్ పార్టీ సీపీఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికెఎంయు ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం దగ్గర ఉన్న సచివాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ పవిత్రకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి కృష్ణయ్య, ఏఐటీయుసీ మండల కార్యదర్శి రంగన్న, మల్లయ్య, గోపాల్, నూర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భక్తకనక దాసు జయంతి వేడుకలు

**హోళగుంద, నవంబర్18, ప్రభాతవార్త:** హోళగుంద మండలంలోని శ్రీ భక్తకనక దాసు 537వ జయంతి వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మాదాసి కురువ సంఘం ఆలూరు తాలుకా ప్రధాన కార్యదర్శి, మండల ఉపాధ్యక్షులు, మైలారి, పెద్దహ్యాటా పంపాన్న, శివబసవన్న గౌడ్‌లు మాట్లాడుతూ శ్రీ భక్తకనక దాసు జయంతి వేడుకలు కనకదాసుని అర్చక వర్గం దాడి నుండి కృష్ణుడిని రక్షించడం వెనుక ఓ ఆసక్తికరమైన కథ ఉందన్నారు. కనకదాసు ఉడిపి ఆలయానికి వచ్చారని శ్రీకృష్ణుడిని ప్రార్థించడానికి ఆలయంలోకి ప్రవేశించడానికి కోరారని చెబుతున్నారన్నారు. కాని అతను కురువ వర్గానికి చెందిన వారు కాబట్టి అర్చక వర్గం కోపం తెచ్చుకుందన్నారు. అతను బాగిలను తేరేడు సేవను హరియో పాడారన్నారు. అంటే దయచేసి తలుపు తెరిచి నన్ను చూడనివ్వండని కోరిన వదలలేదన్నారు. కనకదాసు వీరప్ప గౌడ్ మరియు బచ్చమ్మ దంపతులకు జన్మించారన్నారు. కురువ గౌడ సామాజిక వర్గానికి చెందిన వారని భక్తకనకదాసు జీవితం చెప్పుతుందన్నారు. అతను పుట్టినప్పుడు అతని తల్లిదండ్రులు చిన్నప్ప నాయక అనే పేరు నామకరణం చేశారన్నారు. అతనొక ఆధ్యాత్మిక గురువు వ్యాసరాజు ద్వారా కనకదాసు అని పేరు పెట్టారన్నారు. దైవానుగ్రహంతో కనకదాసు జీవితం ఒక్కసారిగా మలుపు తిరిగిందని కనకదాసు ఓ కృష్ణకుమారి చేతిలో గెలవడానికి ప్రత్యర్థితో యుద్ధంలో నిమగ్నమయ్యాడని నమ్ముతారన్నారు. భగవంతుడు కృష్ణుడు రూపంలో జోక్యం చేసి లొంగిపోమని సూచించారన్నారు. కనకదాసు ఆవేశంతో అంధుడై లొంగిపోవడానికి నిరాకరించాడన్నారు. ప్రాణపాయ గాయాలతో గురై అప్పటికి దైవిక మధ్యవర్తిత్వంతో అద్భుతంగా రక్షించబడ్డారన్నారు. భక్తకనకదాసు 537వ జయంతి వేడుకలు మండలంలోని కోగిలతోట, ఎల్లార్తి, గెజ్జహల్లి, వందవాగిలి, బొమ్మనగుండెనహల్లి, పెద్దహ్యాటా తదితర గ్రామాల్లో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.

## విజ్ఞానానికి నిత్యం పుస్తక పఠనం చేయాలి

**బనగానపల్లె, నవంబర్18, ప్రభాతవార్త:**

జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పుస్తక ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లలిత మాట్లాడుతూ గ్రంథాలయాల వల్ల విద్యార్థులు అపారమైన జ్ఞానాన్ని పొందవచ్చని అలాగే తరతరాలుగా పెద్దలు అందించిన జ్ఞానమంతా గ్రంథాలయాల్లో పుస్తక రూపంలో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. గ్రంథాలయ ఇన్‌చార్జ్ సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ పుస్తకం అష్టభూషణం కాకుండా మస్తకభూషణమై అపారమైన జ్ఞానం సమాజం నిమిత్తం ఉపయోగపడితే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు. అలాగే వైస్ ప్రిన్సిపాల్ బాబునాథ్ మాట్లాడుతూ ఎక్కడ కూడా లభించని జ్ఞానమంతా గ్రంథాలయాల్లోని పుస్తకాల్లో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అధ్యాపకులు బడేసాహెబ్, వసుంధర, సుధాకర్‌రెడ్డి, మహమ్మద్‌గౌస్, రామకృష్ణ, కౌసల్యదేవి, రవికుమార్, నాగరాజారెడ్డి, రామన్న, వరలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు అయ్యప్ప స్వామి దేవాలయంలో విళక్కి పూజ

**కోవెలకుంట్ల, నవంబరు 18, ప్రభాతవార్త**

కోవెలకుంట్ల పట్టణంలోని ఉన్న హరిహర అయ్యప్ప స్వామి దేవాలయంలో విళక్కి పూజ నిర్వహిస్తున్నట్లు గురుస్వామి మురళీకృష్ణ చెప్పారు. అందులో బాగంగా 19వ తేది కార్తీక చవితిం మంగళవారము గణపతి పూజ, పుణ్యాహవచనము, రక్షాబంధనం అఖండదీపము స్థాపనము వాస్తు మండలపారాదన, అంకురార్పణయోగినీ మండపారాదన నవగ్రహ మండపారాదన క్షేత్రపాలకమండ పారాదన సర్వతో భద్ర మండపారాదన గణపతి హోమం 20వ తేదిన బుదవారము అయ్యప్పకు అభిషేకము విళక్కి ఒక పూజ, ఉదయం కుందూ నదినుండి నీరు తెచ్చి అభిషేకము జరుగును పూజా కార్యక్రమం అనంతరము భక్తాదులకు బోజన సదుపాయాలు (బిక్ష) ఏర్పాటు చేయడముజరిగిందన్నారు. 21వ తేది గురువారము వడి పూజ, సాయంత్రము 6గంటలకు హరిహరఅయ్యప్ప దేవాలయంలో నిర్వహించడము జరుగుతుందని చెప్పారు.

## నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలి - సీపీఐ

**బనగానపల్లె, నవంబర్18, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్ట్ పార్టీ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బనగానపల్లె పట్టణంలో సచివాలయాలు 1,3,4 పరిధిలో ఉన్నటువంటి ఇల్లులేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు బనగానపల్లె మండల సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో స్థలాలు ఇచ్చిన వారికి ఇళ్ళ నిర్మించి ఇవ్వాలని ఇళ్ల నిర్మించడానికి గత ప్రభుత్వం ఇచ్చిన రూ.1.80లక్షలు నిర్మాణానికి సరిపోవని ఇంటి నిర్మాణ కోసం రూ.5లక్షలు ఇవ్వాలని, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే నిరుపేదలకు 3సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో నివసించే నిరుపేదలకు 2సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే సీపీఐ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆయా సచివాలయాల అధికారులకు వినతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి సుబ్బారెడ్డి, ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి నంద్యాల జిల్లా కార్యదర్శి శివయ్య, చేతివృత్తిదారుల సంఘం నాయకుడు శివనాగయ్య, కార్యకర్తలు కుళాయప్ప, సుబ్రహ్మణ్యం, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

**కోవెలకుంట్ల, నవంబరు 18, ప్రభాతవార్త :** 57వ వారోత్సవాలను పురస్కరించుకుని స్థానిక ఉన్నత పాఠశాల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు గ్రందాలయ అధికారి బాలతిమ్మారెడ్డి చెప్పారు. కోవెలకుంట్ల ప్రభుత్వం ఉన్నత పాఠశాల్లో తెలుగు ఉపాధ్యాయులు సుధీరు, తిరుపతిరెడ్డి పర్యవేక్షణలో వ్యాసరచన పోటీల పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో గిద్దలూరు గ్రందాయల అధికారి మద్దిలేటి, విద్యార్థులు పాల్గొన్నారు. ఈపోటీలు విజేతలకు గ్రందాలయ వారోత్సవాల ముగింపు రోజునవంబరు 20వ తేదినబహుమతులు ఇవ్వడము జరుగుతుందని బాలతిమ్మారెడ్డి చెప్పారు.

## కంభాలపాడులో డిగ్రీకాలేజికి స్థలపరిశీలన

**క్రిష్ణగిరి, నవంబర్18, ప్రభాతవార్త**



మండల పరిదిలోని కంభాలపాడు గ్రామంలో సోమవారం రోజు డిగ్రీ కాలేజి కోసం స్థల పరిశీలన చేశారు. డోన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భారతి, వైస్. ప్రిన్సిపాల్ వీరాచారి మండల టి.డి.పి నాయకులు పార్లమెంట్ కార్యవర్గసభ్యులు ఆలంకొండ నబిసాహెబ్, మం డల టి.డి.పి అధ్యక్షులు కటారుకొండ మద్రిశ్రీరాములు, ప్రదాన కార్యదర్శి మాదపురం గురుస్వామితో కలిసి స్థలపరిశీలన చేశారు. విద్యుత్ సబ్‌స్టేసన్ వెనుక భాగంలో ఉన్న స్థలంను గుర్తించారు. ఇక్కడి విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలంటే దూర ప్రాంతాలకు వెళ్ళి ఎక్కువ ఖర్చులు పెట్టి చదువుచున్నారు. పేద విద్యార్థులు స్తోమత లేక చదువుకు దూరం కావాల్సి వస్తుందన్నారు. ఈ ప్రాంతం విద్యార్థులకు డిగ్రీ కాలేజి ఉపయోగంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అదికారులు. టి.డి.పి నాయకులు పాల్గొన్నారు.

## పెద్ద గోపాల్‌రెడ్డి మృతి చాలా బాధాకరం

**– మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి**



**బనగానపల్లెరూరల్, నవంబర్18, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని మిట్టపల్లె గ్రామానికి చెందిన పెద్ద గోపాల్‌రెడ్డి(72) ఆకస్మిక మృతి చాలా బాధాకరమని బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. ఈ మేరకు పెద్ద గోపాల్‌రెడ్డి ఆదివారం రాత్రి అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి సోమవారం ఉదయం మిట్టపల్లె గ్రామానికి చేరుకుని పెద్ద గోపాల్‌రెడ్డి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులరి ్పంచారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పెద్ద గోపాల్‌రెడ్డితో తనకు నలభై సంవత్సరాల నుండి పరిచయం ఉందన్నారు. గోపాల్‌రెడ్డి సౌము ్యడు, మృదుస్వభావని ఆయన గుర్తు చేసుకున్నారు. ఆయన మరణం చాలా బాధ కలిగించిందన్నారు.

## బీసీ ఇందిరారెడ్డి పంతం ప్లాస్టిక్ అంతం

**– బనగానపల్లెను క్లీన్ అండ్ గ్రీన్‌గా మార్చడమే తమ లక్ష్యం – బీసీ ఇందిరారెడ్డి**



**బనగానపల్లెరూరల్, నవంబర్18, ప్రభాతవార్త:** సకల మానవళి మనుగడకు ప్రమాదకారిగా మారిన ప్లాస్టిక్ మహమ్మారిని పూర్తిగా అంతం చేసి పచ్చదనాన్ని పెంపొందించి భావి తరాలకు ఆరోగ్యకరమైన సమాజం అందించాలన్న సమున్నత ఆశయంతోపాటుగా బనగానపల్లె నియోజకవర్గాన్ని ప్లాస్టిక్ రహితంగా క్లీన్ అండ్ గ్రీన్‌గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి నా బనగానపల్లె నా ఆరోగ్యం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు బనగానపల్లె పట్టణంలోని పలు వా ్యపార సంస్థలతో, విద్యా సంస్థలతో భేటి అయి ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లు, గ్లాస్‌లు, ఇతర ప్లాస్టిక్ వస్తువులతో కలిగే అనర్థాలను వివరించారు. ఇందులో భాగంగానే సోమవారం పట్టణంలోని స్థానిక కేజీఆర్ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ప్లాస్టిక్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌లో బీసీ ఇందిరారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గత తేదేపా ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను తీసుకురావడం జరిగిందని కేవలం మున్సిపాలిటీల్లో మాత్రమే అలాంటి అవకాశం ఉన్నప్పటికి నాటి ముఖ్యమంత్రి బనగానపల్లెకు ఆ అవకాశం కల్పించారని ఆమె గుర్తు చేశారు. రానున్న రోజుల్లో బనగానపల్లె రూపురేఖలు మారుస్తామని ఆమె హామీ ఇచ్చారు. దీనికి ప్రతిఒక్కరు సహకరించాలని ఆమె కోరారు. అనంతరం నంద్యాల పార్లమెంట్ టీడీపీ వాణిజ ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ ్య మాట్లాడుతూ బీసీ ఇందిరారెడ్డి చేస్తున్న పలు కార ్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా అందరిని ఆకర్షిస్తున్నాయన్నారు. ముఖ ్యంగా గోవులను గోశాలకు తరలించడం వాటి సంరక్షణ కొరకు పశుగ్రాసాన్ని కూడా అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కేజీఆర్ విదా ్యసంస్థల అధినేత కంకర రామచంద్రారెడ్డి, రిటైర్డ్ హెడ్‌మాస్టర్ ఐ.ఎన్.పక్కీరరెడ్డి, టీచర్ నాగరాజు, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

**– ఏఐటీయుసీ జిల్లా కార ్యదర్శి బాలకృష్ణ**

**కొలిమిగుండ్ల, నవంబర్18, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని సచివాలయం–2 వద్ద సోమవారం ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి బాలకృష్ణ ఆధ్వర్యంలో పేద ప్రజలందరికి ఇంటి స్థలాలు మంజూరు చేయాలని ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. భారత కమూ ్యనిస్ట్ పార్టీ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్వేయర్ కౌసల్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ మండల కార్యదర్శి సూర్యనారాయణ, వడ్డె మహేష్, ఆటోయూనియన్ సంఘం మండల అధ్యక్షులు చంటి, కంబగిరి, శ్రీరంగ, రాజు, నాగరాజు, సురేష్, నాగేష్, హసన్, సుదర్శన్, నాగేంద్రలతోపాటు ఆశావర్కర్లు, కార్మికులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాలపై చంద్రబాబు ప్రభుత్వం హామీని నెరవేర్చాలి

**పత్తికొండ, నవంబరు 18, ప్రభాతవార్త**

అర్హులైన పేదలందరికి ఇళ్ల స్థలాలు ఇచే ్చందుకు చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు ఇళ్ల స్థలాల అర్హుల జాబితా, పంపిణీపై తక్షణం దృష్టి సారించాలని సిపిఐ మండల కార్యదర్శి డి రాజాసాహెబ్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో ఉన్న 1,2,3,4,5,6 గ్రామ, వార్డు సచివాలయాల వద్ద నిరసన ధర్నా కార్యక్రమం పట్టణ కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాజాసాహెబ్ మాట్లాడుతూ పేదలకు పట్టణాలలో 2సెంట్లు, పల్లెల్లో 3సెంట్ల ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు మంజూరు చేయాలని కోరుతూ సిపిఐ, బికెఎంయు నేతృత్వంలో సచివాలయాల ముందు నిరసనలు తెలిపి అర్జీలు సమర్పించినట్లు తెలిపారు. సిఎం చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. పత్తికొండతో పాటు మండలంలోని పెద్దహుల్తి, పులికొండ, పందికోన, నలకదొడ్డి గ్రామ సచివాలయాల్లో నిరసన ధర్నాలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతుసంఘం నియోజకవర్గ కార్యదర్శి సురేంద్రకుమార్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెద్ద ఈరన్న, పట్టణ సహాయ కార్యదర్శి సుంకన్న, శ్రీనివాసు, అల్తాఫ్, నజీర్, నాగేంద్ర, శంకర్, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా భక్త కనకదాసు జయంతి వేడుకలు

**పత్తికొండ, నవంబరు 18, ప్రభాతవార్త**

పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శ్రీ భక్త కనకదాసు జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కురువ సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కురువ కులస్తులను గుర్తించి కురువల ఆరాధ్యదైవం శ్రీ భక్త కనకదాసు జయంతిని రాష్ట్రవ్యాప్తంగా పండుగలా జరపడానికి సిఎం చంద్రబాబునాయుడు జీఓ జారీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయనకి కురువల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. తెదేపా కురువలను గుర్తించి ఒక ఎమ్మెల్యే, రెండు ఎంపి, ఒక మంత్రి పదవి ఇచ్చి కురువలను చైతన్య పరిచిందన్నారు. ఈ కార్యక్రమంలో కురుబ, కురువ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ పర్ల శ్రీనివాసులు, మాదాసి కురువ, మాదారి కురువ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కెవెల్ సోమలింగడు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిన లోకనాథ్, కెపి బ్రహ్మయ్య, ఎరుకల చెరువు, కొత్తపల్లి అల్లెప్ప, అగ్రహారం హనుమంతు, క్రాంతి లింగన్న, తిక్క రమేష్, బురుజుల పక్కీరప్ప, చిన్నహుల్తి రంగన్న, ముత్తుకూరు చంద్రన్న తదితరులు పాల్గొన్నారు.

## బోడబండలో శ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి నూతన విగ్రహ ప్రతిష్ట

**తుగ్గలి, నవంబరు 18, ప్రభాతవార్త :** తుగ్గలి మండలం ఉప్పర్లపల్లి గ్రామ పంచాయతీలోని బోడబండ శ్రీశ్రీశ్రీ బోడబండ రామలింగేశ్వర స్వామి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం భక్తిశ్రద్ధలతో వైభవోపాతంగా జరిగింది. ఆలయ ధర్మకర్త సుదర్శన్‌రెడ్డి, ఉప్పర్ల పల్లి గ్రామ సర్పంచ్ కనికిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఆయన కుమారుడు సురేంద్రనాథ్ రెడ్డిల సమక్షంలో నూతన విగ్రహ ప్రతిష్టను వేదపండితుల వేదమంత్రాల నడుమ అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రతిష్టించారు. ఈ నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ, కెడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ రామచంద్రారెడ్డి, పత్తికొండ మాజీ ఎంపిపి నాగరత్నమ్మ, తుగ్గలి శ్రీనివాసరెడ్డి, రాతన మోహన్‌రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొబ్బరికాయ కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ ఉప సర్పంచ్ రామాంజనేయులు, రాంకొండ సుధాకర్‌రెడ్డి, కడమకుంట్ల అమర్‌నాథ్‌రెడ్డి, తుగ్గలి శేఖర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, టిఎండి హుస్సేన్, కోఆప్షన్‌మెంబర్ చాంద్‌భాషా, మరింతమంది వైసిపి నాయకులు పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి...

**– గ్రంథాలయాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి**

**– రిటైర్డ్ తెలుగు పండిట్ నల్లపురెడ్డి**

**ఆదోనిలీగల్, నవంబర్18, ప్రభాతవార్త;** విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని, పోటీల వల్ల విద్యార్థుల్లో ఆలోచనశక్తి, సృజనాత్మకశక్తి పెరుగుతుందని ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల రిటైర్డ్ తెలుగు పండిట్ నల్లపురెడ్డి, రికార్డ్ అసిస్టెంట్ దేవేంద్ర తెలిపారు. ఈ మేరకు సోమవారం స్థానిక గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గ్రంథాలయ అధికారిణి సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక నెహ్రూ మెమోరియల్ పాఠశాల, ప్రభుత్వ బాలికల పాఠశాల, మున్సిపల్ ఉన్నత పాఠశాల, వివేకానంద పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు గ్రంథాలయాల ఉపయోగాలు, సెల్‌ఫోన్ వద్దు పుస్తకమే ముద్దు, చిత్రలేఖనం, సర్దార్ వల్లభాయ్‌పటేల్, వకృత్వపు పోటీలు, మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలు, దేశభక్తి గీతాలపై వ్యాసరచన, వకృత్వపు పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అన్ని కులాలు, మతాల వారు గ్రంథాలయాల సేవలను ఉపయోగించుకోవాలన్నారు. గ్రంథాలయంలో ఉండే పుస్తకాలను చదివి ఉన్నతమైన ఉద్యోగాలు సాధించాలని సూచించారు.

## పెద్దకడుబూరులో సొసైటీ వారోత్సవాలు

**పెద్దకడుబూరు, నవంబరు 18, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన పెద్దకడుబూరులో స్థానిక సొసైటీ కార్యాలయం నందు సహకార పరపతి సంఘం(సొసైటీ) వారోత్సవాలు సోమవారం నిర్వహించారు. సొసైటీ వారోత్సవాల సందర్భంగా సొసైటీ ఆవరణలో సంస్థ జిల్లా అధికారులు శ్రీనివాసులు, మొక్కలు నాటారు. అనంతరం రెయిన్‌బో పాఠశాలలో విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొసైటీ ప్రతి ఏటా రైతులకు రుణాలు ఇవ్వడం జరుగుతుందని అలాగే సొసైటీ ద్వారా సబ్సీడీ ఎరువులు, విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సొసైటీ సేవలను రైతులు సద్వినియోగం చేసుకుని సకాలంలో రుణాలు తిరిగి చెల్లించి సంస్థ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. సొసైటీ కార్యదర్శి మురళీధర్‌రెడ్డి, నారాయణ, సొసైటీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని వారికి ఇంటిస్థలాలు మంజూరు చేయాలి

**– వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నబీరసూల్**

**తుగ్గలి, నవంబరు 18, ప్రభాతవార్త**

ఇల్లు లేని వారికి ఇంటిస్థలాలు మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నబీరసూల్ పేర్కొన్నారు. సోమవారం సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపుమేరకు చెన్నంపల్లి, రాంపల్లి, మారెళ్ల, రాంకొండ, పెండేకల్లు, వందిమడుగుల, కడమకుంట్ల గ్రామాల్లో లబ్ధిదారుల నుండి అర్జీలను సేకరించి గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాల పట్టాలు మంజూరు చేసి ఇళ్ల నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు సిఎం చంద్రబాబునాయుడు ఇల్లు లేని వారికి పల్లెల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు స్థలం ఇచ్చి రూ.4లక్షలు తామే ఇచ్చి కట్టిస్తామని చెప్పిన వాగ్దానాన్ని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అలాగే సూపర్‌సిక్స్‌లో భాగంగా ఇంటి స్థలం ఉన్న ప్రతిఒక్కరికి పట్టా ఇచ్చి రూ.5లక్షల నిధులు మంజూరు చేయాలన్నారు. ఈ సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి నాగరాజు, యువజన సమైక్య నాయకులు చిరంజీవి, మాభాష, మంగనాయక్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## ఎపి ఫారెస్టు అసోసియేషన్ అధ్యక్షుడుగా ఘన విజయం

**: ఆత్మకూరు డివిజన్‌లో చరిత్ర సృష్టించిన ఎఫ్ఎస్ఓ**

**: ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి**





**ఆత్మకూరు, నవంబర్18, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ జూనియర్ ఫారెస్టు అసోసియేషన్ ఆత్మకూరు డివిజన్ అధ్యక్షుడుగా ముక్కిళ్ళపాటి అనిల్‌కుమార్ ఘన విజయం సాధించారు. ఆత్మకూరు డివిజన్‌లో చరిత్ర సృష్టించి ఉదో ్యగుల సమస్యలు పరిష్కరించే విదంగా నేటి నుంచి అధ్యక్ష బాధ్యతలు చేపట్టనున్నారు. అసోసియేషన్‌లో ఉపాధ్యాక్షులుగా సయ్యద్ సాహెబ్‌పీరా, సెక్రటరిగా తహీర్, ఆర్గనైజర్ సెక్రటరిగా కావేరి, జాయింట్ సెక్రటరిగా కుమార్, ట్రెజరర్‌గా ఎస్‌కే. అబితాలు ఎంపికై అసోసియేషన్ కార్యవర్గం ఏర్పడింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ అధ్యక్షుడుగా నాపై నమ్మకం ఉంచి తోటి ఉద్యోగులు నన్ను ఏకగ్రీవంగా గెలుపొందించినందుకు తోటి ఉద్యోగులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అటవీశాఖలో ఎన్నో సమస్యలు ఎదుర్కొని నేడు తోటి ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తూ అటవీశాఖ ఉదో ్యగుల సమస్యల పరిష్కారానికి అధ్యక్షుడుగా తమసేవలు అందించేందుకు అందుబాటులో ఉంటానన్ని అన్నారు. ఉద్యోగులను ఏవైన సమస్యలుంటే నా దృష్టికి తీసుకోని రావాలని తెలిపారు. అధ్యక్షుడుగా అవకాశం ఇచ్చిన ఎపి జూనియర్ ఫారెస్టు రాష్ట్ర అసోసియేషన్ నాయకులకు, ఉన్నతాధికారులకు నాతోటి ఉద్యోగులకు స్నేహితులకు శ్రేయోబిలాషులకు ప్రముఖులకు ప్రతి ఒక్కరికి పేరుపేరున ప్రత్యేకాభినందనలు తెలియజేశారు.

## ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలి

**– సూపర్ సిక్స్ పథకాలపై ఇంకా కాలయాపన చేస్తే తిరగుబాటే**

**– సచివాలయం ఎదుట సిపిఐ ధర్నా**

**కోడుమూరు, నవంబర్ 18, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ కోడుమూరు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక 4,5 సచివాలయాల ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఇక్కడ జరిగిన ధర్నానుద్దేశించి ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ప్రధానకార్యదర్శి ఆవుల శేఖర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు. ఎన్నికల ముందు ఒక మాట ఎన్నికల అనంతరం మరోలా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. దీంతో ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎప్పుడు మంజూరు చేస్తారోనని ప్రజలు ఎదురుచూస్తున్నారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం సాధించలేని సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం వెంటనే అమలు పర్చి పేద ప్రజలకు అండగా ఉంటుందని శుష్కవాగ్ధానాలు చేసుకుందని నేడు అధికారంలో ఉన్నా వాటిని ఆచరణలో వాయిదాలు వేసుకుంటూ ప్రజలను మోసగించే ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఐ నాయకులు బి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భక్త కనకదాస జయంతి వేడుకలు

**– భక్త కనకదాసు అడుగుజాడల్లో నడుద్దాం... – కురువ సంఘం నాయకుల పిలుపు**

హాలహర్వి, నవంబర్18, ప్రభాతవార్త; మండలంలోని గూళ్యం, విరుపాపురం, నిట్రవట్టి, చింతకుంట తదితర గ్రామాల్లో సోమవారం భక్త కనకదాసు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కనకదాస విగ్రహానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. అనంతరం కనకదాసు విగ్రహాన్ని ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా కురువ సంఘం నాయకులు మల్లన్న, మల్లికార్జునలు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ భక్త కనకదాసు అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. భక్త కనకదాస ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు బజారప్ప, లింగన్న, నీలాధర్ తదితరులు పాల్గొన్నారు.

## స్మశానవాటిక స్థలాలను అక్రమించిన వారిపై చర్యలు తీసుకోండి

**మాల, మాదిగల స్మశాన వాటికల హద్దులు చూపించండి**

**నియోజకవర్గం ఇంచార్జీ పల్లె చంద్రశేఖర్**

**ఆత్మకూరు, నవంబర్19, ప్రభాతవార్త:** నియోజకవర్గంలో మాల, మాదిగల స్మశాన వాటికల స్థలాలను అక్రమించి దర్జాగా ఉన్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని బిఎస్పీ పార్టీ శ్రీశైలం నియోజకవర్గ ఇంచార్జీ పల్లె చంద్రశేఖర్ సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజావేధిక కార ్యక్రమంలో ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ అధికారి నాగజ్యోతి, తహశీల్దార్ రత్నరాధికలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఎస్పీ పార్టీ నాయకుడు మాట్లాడుతూ మండల పరిధిలోని అమలాపురం గ్రామంలో ఎస్సీల స్మశాన వాటికను కొంత బాగాన్ని అక్రమించి కొందరు పంటలు వేసుకుంటూ సాగు చేస్తున్నారని తెలియజేశారు. అక్రమణకు గురైన స్థలంను సర్వేచేసి సరిహద్దులు చూపించే బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. అక్రమణల దారులకు నోటీష్‌లు జారీ చేసిన అక్కడవాటిని పట్టించుకోకుండా పంటలు సాగు చేసుకోవడం విడ్డురంగా ఉందన్నారు. నియోజకవర్గ స్థాయిలో మాల మాదిగల స్మశాన వాటికలకు సరిహద్దులు చూపించి అక్రమదారులపై అధికారులు చర్యలు తీకోవాలని బిఎస్పీ పార్టీ ఇంచార్జీ పల్లె చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.

## పోలీసుల సేవలకు ఘన సన్మానం

**స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్‌మున్నా**

**ఓ నిండు ప్రాణాన్ని కాపాడిన పోలీసుల సేవలకు సలాం**

**టిడిపి మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి**



**ఆత్మకూరు, నవంబర్18, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముష్టపల్లె గ్రామానికి చెందిన ఖాదరమ్మ అనే వృద్దురాలు ప్రమాదవశాత్తు కాలు జారి బావిలో పడి ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న విషయాన్ని అటూ వైపుగా వెళ్తాన్న పోలీసులను గమనించిన చిన్నపిల్లవాడు సార్ కాపాడండి కాపాడండి అని కేకలు వేయడంతో విధి నిర్వహణలో ఉన్న పోలీసులు ముష్టపల్లి, బాపనంతాపురం రస్తాలో పంట బావిలో నిండు ప్రాణాన్ని కాపాడిన పోలీసుల సేవలకు సలాం అంటూ సోమవారం పట్టణంలోని స్థానిక పోలీసు స్టేషన్‌లో స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా, టిడిపి మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డిల ఆధ్వర్యంలో వృద్దురాలి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ మౌళాలికి, హోంగార్డు చక్రపాణియాదవ్‌ను పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. ముందుగా ఎస్ఐ వెంకటనారాయణరెడ్డి ఇద్దరు పోలీసులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్, మండల అధ్యక్షుడు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉంటూ ఆపదలో ఉన్న వృద్దురాలికి సహాయం చేసి ప్రాణాలు కాపాడిన పోలీసుల సేవలు అభినందనీయమని కొనియడారు. మానవత్వంతో ఉదో ్యగులమనే మాట మరిచి ఎవరివైన ప్రాణాలే అనే విషయాన్ని గమనించిన పోలీసులకు, పూలమాలతో, శాలువలతో ఘన సన్మానం చేయడం హర్షించదగ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిట్ టిడిపి నాయకులు మోటర్ షఫివుల్లా, క్రీడాల కోచింగ్ నిర్వహకులు రైల్వే మురళి, పోలీసులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మిడుతూరులో వీఆర్వో అసోసియేషన్ సభ్యుల ఎంపిక

**మిడుతూరు, నవంబర్18, ప్రభాతవార్త;**



మిడుతూరు మండల తహసీల్దార్ కార్యాలయ వీఆర్వో అసోసియేషన్ సభ్యుల ఎంపిక సోమవారం ఏకగ్రీవంగా జరిగింది. వీఆర్వో అసోసియేషన్ అధ్యక్షులుగా సంజీవరాజు, ఉపాధ్యక్షులు కాజాహుసేన్, ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, ఉప ప్రధాన కార్యదర్శి రామయ్య, ట్రెజరర్ ఖాదర్‌బాషా, గౌరవాధ్యక్షులు పుల్లారెడ్డి ఎంపికయ్యారు. అదేవిధంగా సభ్యులుగా బాలన్న, సోఫీసాహెబ్, ప్రసాదరావు, సుందర్‌రాజు, శ్రీనివాసులు, రామకృష్ణ, రామయ్యలు ఎంపికయ్యారు. నివేదికను తహసీల్దార్ శ్రీనివాసులకు అందజేశారు.

## ఆలయ ప్రతిష్టకు భంగం కలిగించే సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

**కొత్తపల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త:** నల్లమల కొండల్లో వెలిసిన రాష్ట్రంలో ప్రముఖ క్షేత్రమైన కొలనుభారతి క్షేత్రంలో గుట్కా నలుముచు, పొగత్రాగుచు, ఆలయ ప్రతిష్టకు భంగం కలిగించే ఆలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్‌నగర్ జిల్లాలో బూత్‌పూర్ మండలానికి చెందిన కొంత మంది భక్తులు ఆదివారం మధ్యాహ్నం ఆలయ సమయాల్లోనే అమ్మవారిని దర్శించుకొని ఒడిబియ్యం సమర్పించి పూజలు చేసేందుకు రాగ తలుపులు మూసి ఉండడాన్ని చూసి ఆ భక్తులు ఆలయ సమయాల్లో గుడి మూశారు. దూరం నుండి వచ్చాం తలుపులు తెరవండి అని ఆ సమయంలో విధుల్లో వున్న పురోహితులను అడగ్గా సమయానికి వస్తేనే అమ్మవారి దర్శనం లభిస్తుందన్నారు. మేం గుండె సంబంధిత అపరేషన్ చేయించుకున్నాం. బీపీ, షుగర్‌లు ఉన్నాయి సమయానికి భోజనం చేయాలని అంటూ భక్తులపై విరుచుకుపడ్డారని ఆ భక్తులు ఆరోపిస్తున్నారు. భక్తులు బ్రతిమాలడంతో ఎట్టికేలకు అమ్మవారి ఆలయ తలుపులు తెరిచి తుతూమంత్రంగా పూజ చేసి మమ అనిపించారని భక్తులు తెలిపారు. అమ్మవారికి ఒడి బియ్యంతో రూ.501లు సమర్పించాలని ఆ పురోహితులు డిమాండ్ చేసినట్లు ఆరోపించారు. పురోహితునికి ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రముఖులు తెలుసు ఆయనను ఏవరు ఏమి చేయలేరని ఆలయ సిబ్బందిలో ఒకరు చెప్పినట్లు ఆ భక్తులు ఆరోపించారు. భక్తులు సప్త శివాలయాలను దర్శించుకొని తిరిగి వస్తుండగా ఆలయానికి సంబంధించిన ఒక గదిలో ఆ పురోహితుడు అక్కడున్న సిబ్బందితో పొగత్రాగుచూ గుట్కాలు వేసుకొని కనబడ్డారని భక్తులు ఆరోపించారు. ఆలయ ప్రాంగణంలో సిగరెట్లు, గుట్కాలు వేయరాదని చెప్పాల్సిన ఆలయ పూజారి సిబ్బందితో పొగత్రాగుచూ ఆలయ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారని ఇలాంటి వారి వల్లే ఆలయం అభివృద్ధి చెందలేదన్నారు. ఇలాంటి వారిపై ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# భగవంతుడిని సృష్టించింది మనమే మనలను సృష్టించింది.. తల్లిదండ్రులే !

**: గుడులలో దేవుడిది ఏమాత్రం నడవడంలేదు నడిచేదంతా గురువులదే !!**
**: హైదరాబాద్ గీతా ఫౌడేషన్ ఛైర్మెన్ - బైలూరి యోగీశ్ ప్రభు**



**పగిడ్యాల, నవంబరు 18, ప్రభాతవార్త** భగవంతుడిని సృష్టిచింది మనమే మనలను సృష్టించింది తల్లిదండ్రులేననీ హైదరాబాదు గీతాఫౌడేషన్ ఛైర్మెన్ బైలూరి యోగీశ్ ప్రభువు, తిరుపతి హిందూపరిరక్షణ కర్త రాధా మనోహర్‌దాసు అన్నారు. నంద్యాల జిల్లా పగిడ్యాల కోటవీధిలో వెలసిన ఉమామహేశ్వర దేవాలయ ఆశ్రమము, ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక సేవాసంస్థ ఆధ్యాత్మిక కర్త బొగ్గుల శివారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కార్తీక వనభోజన మహోత్సవం జరిగింది. ముందుగా గ్రామంలో ఆధ్యాత్మిక వేత్తలకు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం సభనిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా హజరైన బైలూరి యోగీశ్ ప్రభువు, రాధా మనోహర్‌దాసు మాట్లాడుతూ ప్రతిఒక్కరు మానజన్మను సార్ధకం చేసుకోవాలనీ, తల్లిదండ్రులు జన్మనిస్తారనీ గురు జన్మలేకుండా చేస్తారన్నారు. భగవంతుడిని మనం సృష్టిస్తామనీ మనలను సృష్టించింది తల్లిదండ్రులనీ, తల్లించిన మించిన దైవంలేదన్నారు. తల్లిదండ్రులు పార్వతి పరమేశ్వరులు అన్నారు. జీవితంలో నాలుగు కష్టమైన పనులనీ సీమకు లిప్టిక్ పెట్టలేమనీ, దోమకు చీరకట్టలేమనీ, ఏనుగును వల్లో కూర్చో బెట్టుకోలేమనీ అదేవిధంగా మనిషినిమాత్రం తృప్తిపరచలేమన్నారు.ఎంత చేశామన్నది ముఖ్య కాదనీ అచరించడమే ముఖ్యమన్నారు. కాకికి అన్నంపెట్టకుండా కోట్లుసంపాదించేవాడికన్నా కూటికి లేకున్నా తల్లిద ండ్రులకు సేవచేసేవాడు కోటీశ్వరుడు అన్నారు.జన్మసార్థకం కావాలంటే తల్లికి సేవచేయాలనీ, రుణం తీర్చుకోవాలన్నారు. అన్నంపెడితే అరిగిపోతుందనీ, చీర ఇస్తే చినిగిపోతుందనీ, జ్ఞానం ఇస్తే పెరిగిపోతుందన న్నారు. జ్ఞానం పట్ల ఆశక్తిఉన్నవాడు జ్ఞానవంతుడిగా రాణిస్తాడన్నారు. జ్ఞానం మనసును శుద్ధిచేస్తుందనీ, సేవనుకర్మను శుద్ధిచేస్తుందన్నారు. ప్రేమ భయాన్ని శుద్ధిచేస్తుందనీ,అందరు ప్రేమించడం నేర్చుకోవాల న్నారు. చెడును చెవులో చెప్పాలనీ, మంచిని మైకులో చెప్పాలన్నారు. చెడు ఊరంతా చెపుతారు కానీ మంచి చెపితే వినడానికి ఆశక్తిచూపరన్నారు. బొగ్గుల శివారెడ్డి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు అభినందనలు అన్నారు. జీవితంలో భాగుపడాలంటే మనం ఎవ్వరిని తిట్టకూడదన్నారు. కులమతాల గొడవలు దినదినానికి పెరిగిపోతున్నా యనీ తగ్గించుకోవాల న్నారు. తైగడితే గొప్పవారు కాదనీ, త్రైచేస్తే గొప్పవారు అవుతారనీ, ఓడిపోతే వెయ్యిసార్లైనా ప్రయత్నంచేయాలన్నారు. అందరిగురించి ఆలోచిం చాలని, మంచిని గురించి పదిమందికి చెప్పాల న్నారు. కులమతాల గొడవలు తగ్గించుకోవడం ఎంతైనామంచిదన్నారు. మనిషిజీ వితంలో ఒక గురువు వుండాలనీ గురువును చేరుకోవడానికి ఒక గురువు కావాలనీ, గురువును మించిన దైవం లేదన్నారు. ఐఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక అతిధి హైదరాబాదు విశ్రాంత ప్రధానాచార్యులు , కర్నూలు సాహితీవేత్త బోలుగద్దె అనిల్‌కుమార్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మాజీ ప్రధానకార్యదర్శి ఎంఎల్‌ఏ బైరెడ్డి రాజశేఖరెడ్డి , నంద్యాల జిల్లా వైఎస్ఆర్‌సిపి అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, బిజెపి నాయకులు బివి. సుబ్బారెడ్డి, గీతామాధురి, రాధారమణి, గంగిరెడ్డి గారి రమాదేవి, బొగ్గుల శరత్‌కుమార్‌రెడ్డి, కొండారెడ్డి, బొబ్బిటి నాగేశ్వరెడ్డి, గంగిరెడ్డిగారి సుభాష్‌రెడ్డి, చల్లా దామోధరెడ్డి, రమణయ్యశెట్టి, బిజెపి కోఆర్డినేటర్ చల్లా దామోదరెడ్డి, మాజీ జెడ్పీటిసి చిమ్మె బిచ్చన్న, బాలాజీసేవాసంస్థ మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి - సీపీఐ

**ఆలూరు రూరల్, నవంబర్18, ప్రభాతవార్త:**

ఆలూరులో పట్టణంలోని సచివాయం-3, మండలంలోని మొలగవెల్లి, పెద్దహోతూరు గ్రామాల్లోని సచివాలయాల వద్ద సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని అధికారులకు వినతిపత్రాలు అందజేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ పార్టీ నాయకులు మాట్లాడుతూ గ్రామాల్లో 3సెంట్లు, పట్టణాల్లో 2సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని అలాగే ఇంటి నిర్మాణం కోసం రూ. 5లక్షలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ధర్నాల్లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేశ్ మాట్లాడుతూ పేద ప్రజలకు ఇంటి స్థలాలులేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అలాంటి కష్టజీవులకు కూటమి ప్రభుత్వం పేదలకు పట్టణంలో 2సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3సెంట్లు ఇచ్చి ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇచ్చిన ఒకటిన్నర సెంటు స్థలం బాత్‌రూమ్ కట్టుకోవడానికి సరిపోదని జగన్ పై విమర్శలు చేసిన చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాలుకా అధ్యక్షులు ఎస్.ఎస్.బాషా, కార్యదర్శి రంగన్న, లక్ష్మీకాంత్, చాకలి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా చదరంగం జట్ల ఎంపికకు పోటీలు

**నంద్యాల టెక్కె, నవంబర్ 18, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో సంజీవనగర్‌లోని శ్రీరామకృష్ణ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో వివిధ వయసుల విభాగాల్లో జిల్లా చదరంగం జట్ల ఎంపిక కోసం పోటీలు నిర్వంచారు. ఈసందర ్భంగా నిర్వహించిన బహుమతి ప్రధానోత్స వ కార్యక్రమంలో జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డా.రవి కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని జ్ఞాపికలు పతకాలు అందజేశారు. ఎంపికైన జట్లు డిసెంబర్ 12న నంద్యాలలో జరగనున్న రాష్ట్రస్థాయి చదరంగం పోటీల్లో పాల్గొనడానికి అర్హత సాధించారు. డిసెంబర్ 12వ తేదిన నంద్యాలలో రాష్ట్రస్థాయి చదరంగం పోటీలు నిర ్వహిస్తున్నామని జిల్లా సంఘం అధ్యక్ష కార్యదర్శులు డా.రవికృష్ణ, రామసుబ్బారెడ్డిలు తెలిపారు. ఈకార్య క్రమంలో సి ఎం ఎస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మునిశేఖర్, టోర్నమెంట్ అర్గనైజర్ రాజా రమేష్ చక్రవర్తి, ఆర్బీటర్ సుజాత, మణికుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు ఓబులేసు, సుబ్బు, ప్రవీణ్‌కుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ అభినందనీయం

**చాగలమర్రి, నవంబర్ 18, ప్రభాతవార్త:** అసెంబ్లీలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ అభినందనీయంగా ఉందని నంద్యాల జిల్లా బిసిసెల్ స్పోక్ పర్సన్ చల్లా నాగరాజుయాదవ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చాక సీతాకాల అసెంబ్లీ సమావేశంలో రాష్ట్ర అభివృద్దికి సంక్షేమానికి సంబంధించి అనేక విషయాలు చర్చించడంతో పాటు అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర బడ్జెట్‌ను తయారుచేసి ప్రవేశపెట్టడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈబడ్జెట్‌లో గ్రామాలు, పట్టణాల అభివృద్ధి ఈ వర్గాల ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, సంక్షేమంతో పాటు విద్యా, వైద్యం, రోడ్లు, పేదలకు గృహ నిర్మాణాలు, ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ నిరుపేద అగ్రవర్ణాల వారికి కూడ ఈబడ్జెట్ ఉపయోగపడేలా ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు నాయుడు నిరంతరం శ్రామికుడిలా పనిచేస్తున్నారన్నారు. ఆళ్లగడ్డలో ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ ఆధ్వర్యంలో ఇప్పటికే సిసి రోడ్లు, డ్రైనేజీలు, ఆర్టీసీలో సమస్యలు తీర్చి కొత్త బస్సులను ప్రారంభించడం, బస్సులేని ప్రాంతాలకు బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవడం అనేక ప్రజా సమస యలను తీర్చడానికి ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారన్నారు. ప్రభుత్వం వచ్చిన అతి కొద్దిరోజుల్లో ఈకార్యక్రమాలు చేపట్టడం జరిగిందని రాబోయే నాలుగు సంవత ్సరాల్లో ఆళ్లగడ్డ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు గుత్తి నరసింహులు, వీరంరెడ్డి భాస్కర్‌రెడ్డి, శంకర్ సుబ్బరావు, పీరయ్య, లక్ష్మీనారాయణ గౌడ్, సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు టైలర్ బాష, బషీర్, బాల దస్తగిరి, ఓబులేసు, కామిశెట్టి రమేష్, చోటు నరసింహారెడ్డి, ప్రకాష్, రామతీర్థం, రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే గ్రామ సభల ధరఖాస్తులను పరిష్కరించాలి

**కొత్తపల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త:** అయా గ్రామాల్లో నిర్వహించిన భూ రీ సర్వే గ్రామ సభల ధరకాస్తులను త్వరగా పరిష్కరించాలని తహశీల్దార్ ఉమా రాణి సూచించారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గ్రామ రెవిన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జరిగి భూ సర్వేపై రైతుల అభ్యంతరాలు ఉంటే ధరఖాస్తు చేసుకోవాలని గ్రామ సభలు నిర్వహించామన్నారు. అందులో నందికుంట, కొత్తపల్లి, శివపురం గ్రామ రైతుల నుంచి 243 ధరఖాస్తుల కొలతల్లో తప్పులు, జాయింట్ పొలాలను వేరుచేయడం వంటి సమస్యలపై ధరఖాస్తులు వచ్చాయన్నారు. వాటిని ఈనెల చివరిలోగా పరిష్కరించాలని అదేశించారు. అదేవిధంగా ప్రజా సమస్యల పరిష్కార వేదికకు కొలతలు, అన్‌లైన్ సమస్యలపై 4 ధరఖాస్తులు, విద్యార్థుల ఆధార్‌కార్డుల్లో మార్పులు, చేర్పులు వివరాలు సరిచేసుకునేందుకు 20 ధరఖాస్తులు వచ్చాయన్నారు. వాటన్నింటిని సత్వరమే పరిష్కరిస్తామన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ పెద్దన్న, అయా గ్రామాల విఆర్వోలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన పంట కోత ప్రయోగాలు...

**- ఆశాజనకంగా వరి దిగుబడులు**

**వెలుగోడు, నవంబర్ 18, ప్రభాతవార్త:** వెలుగోడు మండలం వెలగోడు గ్రామంలో ఏవో పవన్ కుమార్ ఆధ్వర్యంలో వరి పొలాల్లో పంట కోత ప్రయోగాలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ పంట కోత ప్రయోగాలు మండలంలో జోరుగా సాగుతున్నాయి. వరి సరాసరి దిగుబడి నిర్ధారణకు ప్రభుత్వం ఏటా ప్రయోగాలను కొనసాగిస్తుంది. మండలంలో ఈఏడాది విస్తారంగా వరిసాగు చేశారు. వెలుగోడు రిజర్వాయర్ మరియు పంట చెరువుల్లో నీరు పుష్కలంగా ఉండడం అలాగే భూగర్భ జలాలు అందుబాటులోకి రావడంతో బోర్లులో నీరు ఉబికి వస్తోంది. ఈఏడాది సాధారణ విస్తీర్ణం 8500 ఎకరాల్లో గాను 8720 ఎకరాల్లో వరి సాగుచేశారు. వరి పంట నష్టపరిహారాలు చెల్లింపునకు, పంట దిగుబడులను పసిగట్టెందుకు ఈప్రయోగాలు ఉపయోగపడనున్నాయని ఏవో తెలిపారు. ఈఏడాది వరి దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయని ఏవో పవన్ కుమార్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఈఓతో పాటు వ్యవసాయ విస్కరణ సిబ్బంది రామకృష్ణ, వెంకట శివ, నాగమణి, పసల భీమా ఏజెంట్ ఖలీల్ అహ్మద్, తలారులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**వెల్దుర్తి, నవంబర్18, ప్రభాతవార్త**

స్థానిక శాఖా గ్రంథాలయంలో సోమవారం విద్యార్థులకు వ్యాసరచన,వకృత్వ పోటీలను గ్రంథాలయాధికారిణి కవితబాయి అధ్యక్షతన నిర్వహించారు.గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తిరివీధి సాయిప్రసాద్ ఆధ్వర్యంలో 57వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కవితబాయి తెలిపారు.ఈ సందర్భంగా సాయవప్రసాద్ మాట్లాడుతూ ఈ పోటీల్లో గెలుపొటములు సహజమని,పాల్గొనడమే ముఖ్యమన్నారు.నిర్భయంగా వచ్చి ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికి ముగింపు వారోత్సవాల రోజున బహుమతులు ఇవ్వబడునన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తిరివీధి సాయిప్రసాద్,గ్రంథాలయాధికారిణి కవితబాయి, ఉపాధ్యాయుడు మద్దిలేటి,హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు,కమిటీ సభ్యులు వైద్యం రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి-సిపిఐ

**వెల్దుర్తి,నవంబర్18,ప్రభాతవార్త :** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కూటమి భ్రుత్వం అమలు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి టి.క్రిష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వెల్దుర్తి,అల్లుగుండు గ్రామాల సచివాలయాల ముందు సోమవారం సిపిఐ నాయకులతో కలిసి ఆయన ధర్నా నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో 3 సెంట్లు,పట్టణాల్లో 2 సెంట్ల ఇళ్ల స్థలాలు ఇస్తామన్నారన్నారు.గత ప్రభుత్వంలో గ్రామాలకు దూరంగా నివాసయోగ్యం లేని చోట సెంటున్నర స్థలం ఇచ్చారని అయితే తాము ఈ స్థలాలను పట ్టణ,గ్రామాలకు సమీపంలో ఇవ్వాలని పోరాటం చేశామన్నారు.పూర్తిస్థాయిలో నిరుపేదలెవరు అక్కడకు వెళ్లి ఇళ్లు కట్టుకోలేదన్నారు.ఎన్నికల సమయంలో చంద్రబాబునాయుడు ఇళ్ల విషయంలో పలు హామీలు ఇచ్చారని,ఇంటి నిర్మాణంకై రూ.4లక్షలు ఇస్తామన్నారన్నారు.కూటమి ప్రభుత్వం హామీలన్ని అమలు చేయాలని కోరుతూ సచివాలయం కార్యదర్శికి వినతిపత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాజు,చిన్నమాదులు, వెంకటేశ్వర్లు, చిలిపి క్రిష్ణ,సురేంద్రయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ ఆత్మగౌరవాన్ని భంగం కలిగించే చర్యలను ఆపండి

**నంద్యాల,నవంబర్ 18,ప్రభాతవార్త ప్రతినిధి:** రాయలసీమ ఆత్మగౌరవానికి భంగం కలిగించే చర్యలను ఆపాలని, వట్టి మాటలు కట్టిపెట్టి రాయలసీమ సమగ్రాభివృద్ధిపై కార్యాచరణ చేపట్టాలని సాగునీటి సాధన సమితి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారంరాయలసీమ సాగునీటి సాధన సమితి ప్రధాన కార్యాలయంలో రాయలసీమ ఆత్మగౌరవ దినోత్సవాన్ని లాయర్ క్రిష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సంధర్బంగా ముఖ్య అతిథిగా హాజరయిన ఆంధ్రబ్యాంక్ విశ్రాంత ఎజియమ్ శివనాగిరెడ్డి మాట్లాడుతు మహాసభలలో భాగంగా 1928 నవంబర్ 18న నంద్యాలలో జరిగిఇన దత్తమండలల సమావేశంలో రాయలసీమ అని నామకరణం జరిగిందన్నారు. యలసీమలో ఏర్పాటు చేసిన కార్యాలయాల తరలింపు తక్షణమే ఆపాలని,రాయలసీమలో హైకోర్టు, కృష్ణానదిఇ యాజమాన్య బోర్డు కార్యాలయం ఏర్పాట్లను తక్షణమే చేపట్టాలని, కృష్ణా, తుంగభద్ర,పెన్నా నదులు,రాయలసీమలోని వాగుల వంకల నీటి సంరక్షణకు సాగునీటి బడ్జెట్‌లో 42శాతం నిధులు కేటాయించాలని, ఎన్నికలలో హామీ ఇచ్చినట్లుగా గుండ్రేవుల రిజర్వాయర్, సిద్దేశ్వరం అలుగు తదితర నిర్మాణాలను చేపట్టాలని, నంద్యాల వ్యవసాయ పరిశోధనా స్థానంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కలెక్టరేట్‌ను తక్షణమే తరలించి రాయలసీమ గౌరవ ప్రతీక అయిన నంద్యాల వ్యవసాయ పరిశోధనా స్థానం పరిరక్షణ చేపట్టాలని, శుష్క వాగ్దానాలతో రాయలసీమను మభ్యపరిచే కార్యక్రమాలకు అంతం పలకాలని సమావేశంలో డిమాండ్ చేశారు. రాయలసీమ ఆత్మగౌరవానికి విఘాతం కలిగించే ప్రభుత్వ చర్యలను నిలువరించడంలో రాయలసీమ ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు క్రియాశీలక పాత్ర వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యాక్షులు వై.యన్.రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి,మహామ్మద్ ర్వేజ్, మాజీ సర్పంచ్ రామగోపాలరెడ్డి,పట్నం రాముడు, జాతీయ బీసి వెల్ఫేర్ డెవలెప్‌మెంట్ సంఘం కార్యదర్శి సంజీవరాయుడు, మహేశశ్వర్‌రెడ్డి, చెరుకూరిఇ ఎంకటేశ్వరనాయుడు, సౌదాగర్ ఖాసీంమియా, భాస్కర్‌రెడ్డి, శ్రీనువాసులు,శ్రీహరి, నిట్టూర్ సుధాకర్‌రావు, క్రిష్ణమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ భక్త కనకదాసు జయంతి వేడుకలు

**సుంకేశ్వరి(మంత్రాలయం),నవంబర్ 18,ప్రభాతవార్త:** మండల పరిధిలోని సుంకేశ్వరి గ్రామంలో కురుబల ఆరాధ్యదైవం శ్రీ భక్త కనకదాసు జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి.ఈ వేడుకలు గ్రామ కురుబ సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించారు.ముందుగా శ్రీ భక్త కనకదాసు విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అశేష భక్తులమధ్య ప్రభోత ్సవం నిర్వహించారు.ఈ వేడుకల్లో టిడిపి యువజన నాయకులు రామకృష్ణారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ప్రభోత ్సవంలో పాల్గొని రథోత ్సవం నిర్వహించారు.అదేవిధంగా వైసిపి మండల అధ్యక్షులు గుర్రెడ్డి భీంరెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొని రథోత ్సవంలో పాల్గొన్నారు.సాయంత్రం అనేకమంది భక్తులమధ్య బీరప్పడోలు,మంగళ వాయి ద్యాలమధ్య మహా రథోత ్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చలపతి, బీరప్ప,నరసింహులు,లక్ష్మిరెడ్డి,లక్ష్మణ్ణ,వైసిపి నాయకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ ఆర్డర్ లెక్కచేయని ఈఓ

**చాగలమర్రి, నవంబర్ 18, ప్రభాతవార్త:** బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఈఓ అడిషనల్ కమిషనర్ ఆర్డర్‌ను లెక్కచేయడం లేదని చాగలమర్రి పట్టణానికి చెందిన వేలం పాట దారులు కెవిఎన్ ఎంటర్‌ప్రైజెస్ ప్రొప్రైటర్ రామాంజనేయులు ఆరోపించారు. సోమవారం ముత్యాలపాడు బస్టాండ్‌లోని నోబెల్ థియోటర్ అవరణలో మాట్లాడుతూ అక్టోబర్ 10 లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో తలనీలాల వేలం పాటలు నిర్వహించారన్నారు. ఈ వేలం పాటలకు హైదరాబాద్ నుండి కళావతి ఎంటర్‌ప్రైజెస్, హిందూపురం నుండి రాజా ఎంటర్‌ప్రైజెస్, అద్దంకి నుండి ఒకరు, చాగలమర్రి నుండి కెవిఎన్ ఎంటర్‌ప్రైజెస్ నలుగురు బహిరంగ వేలం పాటల్లో పాల్గొన్నారు. ఈఓ రామాంజనేయులు గత ఏడాది కంటే తకు ్కవ వేలం పాటలు పాడితే వాటిని రద్దుచేసి మళ్లీ వేలం పాటలు నిర్వహిస్తామన్నారు. బహిరంగ సీల్డ్ కవర్‌లో ప్రొద్దుటూరుకు చెందిన మజ్జె ఎంటర్‌ప్రైజెస్ వారికి టెండర్‌ను ఇచ్చారన్నారు. ఈవిషయంపై టెండర్ దారులు కమిషనర్ వద్దకు వెళ్లి జరిగిన విషయం వివరించగా ఆయన స్పందించి తిరిగి టెండర్లు నిర్వహించాలని అర్డర్లు ఇచ్చారన్నారు. ఈఓ రామాంజనేయులు మాత్రం కమిషనర్ ఆర్డర్‌ను లెక్కచేయకుండా ప్రొద్దుటూరుకు చెందిన కాంట్రాక్టర్‌లకే తలనీలాలు అప్పగించారని ఆరోపించారు. ఇదేమిటని తాము నిలదీయగా ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారమే నడుచుకుంటున్నామని తిరిగి టెండర్లు పిలుస్తామని చెప్తున్నారే తప్ప ఇంతవరకు పిలువలేదన్నారు. గత ఏడాది తలనీలాలు రూ.1.85 కోట్లు పలకగా ఈఏడాది సుమారు రూ.2 కోట్ల వరక వేలం పాటలు రావచ్చని వారు తెలుపుతున్నారన్నారు. ఈఓ నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వానికి గండిపడుతుందని తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి అనధికారికంగా వెళ్తున్న తలనీలాలను నిలువరించి తిరిగి టెండర్లు పిలిచి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాలని కోరుతున్నారు.

## విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ

**దేవనకొండ,నవంబరు 18,ప్రభాతవార్త**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పిఎసిఎస్) 71వ సహకారోత్సవాలు సందర్బంగా మండల కేంద్రమైన దేవనకొండలోని సహకార సొసైటీ నందు సోమవారం విబిఆర్ పాఠశాలలో 40మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్,పెన్సిళ్లను పిఐసి అధ్యక్షులు అశోక్‌కుమార్,బ్రాంచ్ చీఫ్ మేనేజర్ శ్రీనివాసులు,మేనేజర్ మల్లికార్జున,పిఎసిఎస్ సిఈఓ రహంతుల్లాలు అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని ముమ్ముందు కూడా విద్యార్థులు చదువుకునేందుకు తమ సొసైటీ తరుపున సహాయ,సహకారాలు అందిస్తామన్నారు.

## ప్రమాణస్వీకారోత్సవానికి మంత్రిని ఆహ్వానించిన ఛైర్మన్లు

**నంద్యాల, నవంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:**



రాష్ట్ర రోడ్లు,భవనాలు,పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిని 19న ఛైర్మన్లుగా ప్రమాణస్వీకరణ,భాధ్యతలు చేపడుతున్న సంధర్భంగా సోమవారం సచివాలయంలోని మంత్రి చాంబర్‌లో మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనువాసులురెడ్డి ఏపి ఎన్విరాన్ మెంట్ మేనేజ్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి,ఏపి ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ పాల్గొన్నారు.

## నిజాముద్దీన్ కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

**ఆదోని అర్బన్,నవంబరు 18,ప్రభాతవార్త :** పట్టణంలోని నిజాముద్దీన్ కాలనీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కౌన్సిలర్ ఫయాజ్ అహ్మద్ అన్నారు. సోమవారం మున్సిపల్ కమీషనర్ కృష్ణ,మున్సిపల్ ఛైర్మన్ శాంతలను కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా కౌన్సిలర్ ఫయాజ్ అహ్మద్ మాట్లాడుతూ నిజాముద్దీన్ కాలనీలో మరుగుదొడ్డు పడిపోయాయని వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. అలాగే కాలనీలో నెలకొన్న పలు సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. కమీషనర్ ఇందుకు సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

## అమకతాడులో ఆంజనేయస్వామి విగ్రహప్రతిష్ట

**క్రిష్ణగిరి,నవంబర్18,ప్రభాతవార్త**

మండల పరిదిలోని అమకతాడు గ్రామంలో బుధవారం రోజు ఆంజనేయస్వామి విగ్రహప్ర తిష్ట జరుగునని గ్రామపెద్దలు ,ఉత్సవకమీటీసభ్యులు తెలియజేశారు.అదే రోజు టోల్‌గేట్ సమీపాన అభయాంజనేయస్వామి విగ్రహప్రతిష్ట జరుగునన్నారు.ప్రతిష్ట కార్యక్రమంలో భా గంగా సోమవారం నుంచి పూజలు ప్రారంభం అయినాయి.వేద పండితులు విగ్రహమూర్తు లకు పవిత్ర గంగాజలాలతో అబిషేకాది కార్యక్రమాలు చేశారు.అదే విధంగా సు ఒకులమ్మ దేవాలయం ఎదుట ద్వజస్తంభం,వీరబ్రహేంద్రస్వామి గుడి ఎదురుగా ధ్వజస్తంభం,సత్యనారాయణస్వామి కట్ట,బొడ్రాయి ప్రతిష్ట,వాల్మీకి విగ్రహప్రతిష్ట జరుగునన్నారు.కావున భక్తులు అదిక సంఖ్యలో పాల్గోని విగ్రహాల ప్రతిష్టలో పాల్గోన వలిసిందిగా గ్రామస్తులు కోరారు.

## అందరికి ఆదర్శమూర్తి శ్రీశ్రీ భక్త కనకదాసు

**- జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ బత్తిన వెంకటరాముడు**

**తుగ్గలి,నవంబరు 18,ప్రభాతవార్త :** దైవ చిత్తనలతో గొప్ప వ్యాఖ్యలను రచించిన తత్వవేత్త అయిన శ్రీశ్రీ భక్త కనకదాసు అందరికి ఆదర్శమూర్తి అని జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ బత్తిన వెంకటరాముడు అన్నారు. సోమవారం నగరంలో జరిగిన శ్రీశ్రీ భక్తకనకదాసు 537వ జయంతి మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా భక్త కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బత్తిన వెంకటరాముడు మాట్లాడుతూ భక్త కనకదాసు కురువ కుల బాంధవులు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా భక్త కనకదాసు జయంతిని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. యువత పట్టుదలతో భక్త కనకదాసును స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే కురువలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ సంగొళ్లి రాయన్న రాష్ట్ర కార్యదర్శి బత్తిన కిరణ్‌కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీపురం,డోన్ నియోజకవర్గం అధ్యక్షుడు మధు,కురువ కార్పొరేషన్ డైరెక్టర్లు రామకృష్ణ,వెంకటరాముడు,ఉదయ్‌కుమార్,ఉమ్మడి కర్నూలు జిల్లా గొర్రెల మేకల సహకార సంఘం ఛైర్మన్ కె శ్రీనివాసులు,డైరెక్టర్ ఎంకె మద్దిలేటి,చంద్ర,మాదాసి కురువ రాష్ట్ర అధ్యక్షుడు తిరుమలేష్,మల్లికార్జున,పురుషోత్తం,యుగంధర్,చంద్రశేఖర్,బిసి సంఘం నాయకులు బత్తుల నారాయణ,ధనుంజయచారితో పాటు పలువురు పాల్గొన్నారు.

## వేదావతి ప్రాజెక్టు సాధన కోసం నవంబరు 20న జరుగు రాస్తారోకోను జయప్రదం చేయండి

**ఆలూరు,నవంబరు 18,ప్రభాతవార్త**

వేదావతి ప్రాజెక్టు సాధన కోసం నవంబరు 20వ తేదీ జరుగు రాస్తారోకోను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని స్థానిక కామ్రేడ్ జ్యోతిబసు భవన్‌లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ షాకీర్ అధ్యక్షతన రాజకీయ పార్టీలు,ప్రజాసంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్బంగా కె ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు,పాలకులు మారిన ఆలూరు నియోజకవర్గ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్లు ఉందన్నారు. ఎన్నో ఏళ్లుగా నియోజకవర్గ ప్రజలకు తాగు,సాగునీరు అందించేందుకు 8టిఎంసిలతో వేదావతి రిజర్వాయర్‌ను నిర్మిస్తే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు,పాదయాత్ర,ధర్నాలు చేపట్టి ప్రభుత్వం దృష్టికి తీసుకెళితే 2018లో వేదావతి రిజర్వాయర్‌ను చేపతామని కోడుమూరులో వర్చువల్‌గా శంకుస్థాపన చేయడం జరిగిందని అందుకు దాదాపు రూ.19వందల కోట్లు సరిపోతుందని బడ్జెట్ అంచనా వేయడం జరిగిందన్నారు. 2019లో వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత రీటెండరింగ్ పేరుతో నిధులు కేటాయించి పనులు చేపట్టినా అర్ధాంతరంగా నిధులు మళ్లించి నిర్మాణ పనులు ఆగిపోయేలా చేసిందన్నారు. ప్రస్తుతం టిడిపి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిందని అయితే ఆలూరు నియోజకవర్గం వైపు కన్నెత్తి చూడలేనటువంటి పరిస్థితి ఉందన్నారు. వెంటనే వేదావతి రిజర్వాయర్ నిర్మాణానికి 2024-25బడ్జెట్‌లో రూ.500కోట్లు నిధులు కేటాయించి 8టిఎంసిల సామర్థ్యంతో నిర్మాణం చేపట్టాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాధాకృష్ణ,సిపిఐ తాలుక నాయకులు భూపేష్,కాంగ్రెస్ తాలుక ఇంచార్జ లక్ష్మీనారాయణ,బిఎస్‌పి తాలుక ఇంచార్జ రామలింగ,సిపిఐ (ఎంఎల్)న్యూ డెమోక్రసీ తాలుక కార్యదర్శి మునిస్వామిలు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం సస్యశ్యామలం కావాలంటే అది వేదావతి ప్రాజెక్టుతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ తాలుక నాయకులు కత్తి రామాంజనేయులు,ఎల్లప్ప,గోవిందు,సిపిఎం నాయకులు హనుమంతు,కెపి నారాయణస్వామి,క్రిష్ణ,బాలకృష్ణ,వెంకటేశ్వర్లు, ఈరన్న,నాగరాజు, విఠల్,పరమేష్, కె నాగరాజు,కాంగ్రెస్ పార్టీ తాలుక నాయకులు లక్ష్మన్న,రామాంజనేయులు,అమానుల్లా,డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మైన తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలవారోత్సవాలలోభాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**- గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ**

**పగిడ్యాల, నవంబరు 18,ప్రభాతవార్త :** 57వ జాతీయ గ్రంథాల వారోత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక జెడ్పీపాఠశాలలోని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ తెలిపారు. ఈ సందర్బంగా అమె మాట్లాడుతూ సీనియర్ విభాగంలో (8,9,10తరగతులు) విద్యార్థినీ విద్యార్థులకు గ్రంథాయము యొక్క ప్రాముఖ్యత అంశంమీద , జూనియర్ విభాగంలో బాలల దినోత్సవం నవంబరు 14, అంశంమీద వ్యాసరచన పోటీలు నిర్వహించి నట్లు గ్రంథాలయ అధికారిణి తెలిపారు. మంచిమార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు 20వతేదీన బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుందనీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ తెలిపారు.

## పేదలకు ఇల్లు,ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

**దేవనకొండ,నవంబరు 18,ప్రభాతవార్త**

అర్హులైన పేదలకు ఇల్లు,ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం(వ్యకాస) జిల్లా సహాయ కార్యదర్శి కె మద్దిలేటిశెట్టి,సిపిఐ మండల కార్యదర్శి ఎం నరసారావు,వ్యకాస మండల అధ్యక్షులు సి కృష్ణలు డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని 8 సచివాలయాల ముందు జరిగిన ఆందోళనలో అర్హులైన లబ్దిదారులతో ఇల్లు,ఇళ్ల స్థలాల కోసం అర్జీలు ఇచ్చే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కె భాస్కర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంటు,పట్టణాల్లో సెంటు చొప్పున ఇళ్ల స్థలాలు పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాలు పట్టణాలకు సుదూరంగా నివాసయోగ్యం కాని ప్రాంతాలలో కేటాయించడం జరిగిందని ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు చూపలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చే ఒక సెంటు స్థలం పేదల నివాసానికి సరిపోదని ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందన్నారు. సిఎం చంద్రబాబు ఎన్నికల ముందు గ్రామాల్లో మూడుసెంట్లు,పట్టణాల్లో రెండు సెంట్లు ఇస్తామని హామీ ఇచ్చారని ఇచ్చిన మాట ప్రకారం ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యకాస నాయకులు బజారే కిష్టన్న,రంగస్వామి,నరసింహులు,ఓంకార్, హరిచంద్ర ,నాగేశ్వరరావు, శ్రీనివాసులు,రాము,ధర్మరాజు,శంకర్,దస్తగిరి,రంగస్వామి,రమేష్,వీరాంజి తదితరులు పాల్గొన్నారు.

## దీపం..పరంజ్యోతి స్వరూపం..

**-ఘనంగా దేవాలయాల్లో కార్తీక సందడి**

**కోసిగి, నవంబరు 18, ప్రభాతవార్త :** దీపం పరంజ్యోతి స్వరూపం..ముఖ్యంగా కార్తీక దీపం సకల పాపహరణంగా భక్తులకు ఉత్తమగతులు ప్రాప్తింపజేస్తుందని పురోహితులు తెలుపుతునా న్రు....అంతేకాక కార్తీక మాసం శివుడికి ఎంతో ప్రతీకరం..ఆరాధ్యం..కార్తీకమంటేనే కకలవికలమైన మనస్సులో ప్రశాంతత కలిగించేందని అర్థం ఉందని చెబుతారు..కార్తీక మాసంలో శివుడిని భక్తితో పూజిస్తే శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం.. అందుకే ప్రతి మహిళ ఆరనీకుమా ఈ దీపం.. కార్తీక దీపంఅంటూ శివున్ని అత ్యంత భక్తి శ్రద్ధలతో ఆరాధిస్తారు. ఇందులో భాగంగానే కార్తీకమాసం మూడో సోమవారం కోసిగిలోని వివిధ శివాలయాల్లో పూజలు నిర్వహించారు. విభిన్న రూపాలలో ప్రమిదాలను వెలిగించి శివుడి పాదాలతో దీపాలను అమర్చి మహిళలు తమ భక్తిని చాటుకున్నారు. అంతకు ముందుగానే భక్తులు గంగ స్నానాలు చేసి నిష్టతో దీపారాధన చేశారు. అలాగే మండల పరిధిలోని వివిధ శివాలయాల్లో 365 ఒత్తులతో దీపాలు వెలిగించి బందుమిత్రులతో కలసి వనభోజనం చేశారు. ఈ సందర్బంగా నిర్వహించిన దీపాలంకరణ భక్తులను ఎంతో ఆకట్టుకుంది. మహిళలు, భక్తులు వ్రతాలు చేసి కంకణాలు కట్టుకున్నారు.

## పక్కా గృహాలు నిర్మించాలి

**కొత్తపల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త:** గతంలో పట్టాలు ఇచ్చిన వారికి స్థలాలు చూపించి పక్కా గృహాలు నిర్మించాలని సిపిఐ మండల కార్యదర్శి కేతం వెంకటశివుడు,వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు నాగమణి, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రం కొత్తపల్లి, గువ్వలకుంట్ల, పెద్ద గుమ్మడాపురం గ్రామ సచివాలయాల్లో అయా గ్రామ పంచాయితీల కార్యదర్శులకు ఇంటి స్థలాల కోసం వినతి పత్రం సమర్పించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ 2004 సంవత ్సరంలో అప్పటి టిడిపి ప్రభుత్వం పేదలకు ఇళ్ళ పట్టాలు ఇచ్చారు కానీ ఇంతవరకు స్థలాలు చూపలేదన్నారు. ఇప్పుడు మళ్లీ టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉంది కావునా పాత పట్టాలు ఉన్నవారికి స్థలాలు చూపించి పక్కా గృహాలు నిర్మించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమలో మహిళా మండలి నాయకురాలు ముర్తుజాబీ, బాలకృష్ణ, లింగమయ్య, టి రమణయ్య, భీమలింగం, శంకర్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

**కొత్తపలి , నవంబర్ 18, ప్రభాతవార్త:** మండల పరిధిలో నేటి నుంచి 22వ తేది వరకు జరిగే ఆధార్‌క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఏపీడిఓ మేరి ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె సోమవారం మాట్లాడుతూ నేటి నుంచి జరిగే ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నేడు ఎదరుపాడు గ్రామ సచివాలయంలో 20 దుద్యాల సచివాలయంలోను, 21న గువ్వలకుంట్ల గ్రామ సచివాలయంలో 22న మండల కంద్రమైన కొత్తపల్లి గ్రామ సచివాలయంలో ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నారని ఆధార్ నమోదు, ఆదార్ కార్డు లేనివారు 5 సంవత్సరాల నుండి 15 సంవత ్సరాలలోపు బాలబాలికలు, ఇంటి చిరునామా, మొబైల్ మార్పు, ఫోటో మార్చుకోవడం వంటి వాటి కోసం ఈకేంద్రాలను సంప్రదించాలన్నారు. అదేవిధంగా 2010-2016 వరకు మధ్య ఆధార్ నమోదు చేసుకున్న తవారుత ఒక్కసారి కూడ ఆధార్ కేంద్రాల్లో అప్‌డేట్ చేసుకోని వారు చేయించుకోవాలని తెలిపారు.

## విశిష్టమైన అనుభూతి తగ్గింపుపై దృష్టిసారిద్దాం

**కర్నూలు విద్య, నవంబర్ 18, ప్రభాతవార్త:**

భవిష్యత్తు వినియోగదారులను దృష్టిలో పెట్టుకొని డిజిటల్ ప్రపంచంలో విశిష్టమైన అనుభూతి పొందేలా ప్రత్యేక తగ్గింపులు అందించడంపై ప్రత్యే ్యక దృష్టిసారిస్తామని వి ఐ క్లస్టర్ బిజినెస్ హెడ్ ఆనంద్ దానీ పేర్కొన్నారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో సేవలు మరింత విస్తృత పరిచేదిశగా తమ నెట్వర్క్‌ను 900 ఎంహెచ్‌జెడ్ వినియోగం 2500గా పెంపుకు అనేది కీలక అడుగులు అన్నారు. ఈద్వారా మరింత మెరుగైన ఇండోర్ కవరేజ్ అత్యుత్తమ కాలింగ్ నెట్వర్క్ విఐ గిగా నెట్‌పై అత్యంత వేగమైన డేటా స్పీడ్‌లను వినియోగదారుల అనుభూతి చెందడానికి ఈపెంపు ఎంతోగాను ఉపయోగపడుతుందన్నారు. నెలకు రూ.248తో వి ఐ సినిమాలు, టీవీప్లస్, రూ.154తో సినిమాలు టీవీ లైట్ ఉన్నాయన్నారు. అలాగే ఓటీపీ ప్లాట్ఫామ్లకు ఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో విఐ తమ బండ్లింగ్ ప్లాన్లను కూడ విస్తరిస్తోందన్నారు. ప్రస్తుతమున్న వాటిని కొనసాగిస్తూనే మరిన్ని భాగస్వాములను కుదుర్చుకుంటున్నట్లు ఆనంద్ దానీ తెలిపారు.

# లక్షదీపోత్సవం - పుష్కరిణీ హారతి



**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్17, ప్రభాతవార్త**
కార్తిక మూడవ సోమవారం సందర్భంగా పుష్కరిణి వద్ద దేవస్థానం లక్షదీపోత్సవం మరియు పుష్కరిణిహారతి నిర్వహించింది. లోక కల్యాణం కోసం ఈ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

**లక్షదీపోత్సవ:** ఈ దీపోత్సవ కార్యక్రమంలో పుష్కరిణీ ప్రాంగణమంతా కూడా దీపాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది.

**పుష్కరిణి హారతి(దశవిధ-హారతులు):** సోమవారంనాడు సాయంత్రం గం.6.30ల నుండి ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లకు మరియు పుష్కరిణీకి దశవిధ హారతులు శాస్త్రోక్తంగా ఇవ్వబడ్డాయి. కాగా ఈ కార్యక్రమానికి ముందుగా శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పుష్కరిణి వద్దకు వేంచేబు చేయించి విశేషంగా పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్లకు, పుష్కరిణికి దశవిధ హారతులను ఇవ్వడం జరిగింది. అనంతరం ఓంకారహారతి, నాగహారతి, త్రిశూలహారతి, నందిహారతి, సింహహారతి, సూర్యహారతి, చంద్రహారతి, కుంభ హారతి, నక్షత్రహారతి, కర్పూరహారతులు సమర్పించబడ్డాయి.

**దశహారతులు - దర్శనఫలం:**
1)-ఓంకారహారతి:-పరబ్రహ్మ స్వరూపమైన బీజాక్షరమే ఓంకారం. ఈ ఓంకారహారతిని దర్శించడం వలన కష్టాలన్నీ నివారించబడుతాయి. సకల శుభాలు కలుగుతాయి.
2)-నాగహారతి:-ఈ నాగహారతిని దర్శించడం వలన సర్పదోషాలు తోలగిపోతాయి. సంతానం కలుగుతుంది.
3)-త్రిశూలహారతి:-ఈ త్రిశూలహారతిని దర్శించడం వలన అపమృత్యువు అంటే అకాలమరణం తొలగిపోతుంది. గ్రహదోషాలు నివారించబడుతాయి.
4)-నందిహారతి:-ఈ నందిహారతిని దర్శించడం వలన భయం, దు:ఖము ఉండవు. అనందం, ఉత్సాహం, లబిస్తాయి.
5)-సింహహారతి:-ఈ సింహహారతిని దర్శించడం వలన శత్రుబాధలు తొలగుతాయి. మనో ధైర్యం కలుగుతుంది.
6)-సూర్యహారతి:-ఈ సూర్యహారతిని దర్శించడం వలన ఆరోగ్యం చేకూరుతుంది. దీర్ఘాయుష్షు లబిస్తుంది.
7)-చంద్రహారతి:-ఈ చంద్రహారతి దర్శించడం వలన మనశుద్ధి కలిగి, ఈర్ష్య, అసూయ ద్వేషాలు తొలగిపోతాయి. మానసిక ప్రశాంతత లబిస్తుంది.
8)-కుంభహారతి:-ఈ కుంభహారతిని దర్శించడం వలన కోరుకున్న కోరికలు నెరవేరుతాయి. సంపదల కలుగుతాయి.
9)-నక్షత్రహారతి:-ఈ నక్షత్రహారతిని దర్శించడం వలన జాతక దోషాలు తొలగిపోతాయి, చేపట్టిన పనులలో విజయం లబిస్తుంది.
10)-కర్పూరహారతి:-ఈ కర్పూరహారతిని దర్శించడం వలన పాపాలన్నీ తొలగిపోతాయి. యజ్ఞఫలంతో పాటు అష్ట ఐశ్వర్యాలు సిద్దిస్తాయి

# ఐపీపీబీ ఆరంభంతో.. ఆర్థిక లావాదేవీలు సులభతరం

**: పోస్టల్ ఇన్స్పెక్టర్ స్వామి నాయక్**



**కర్నూలు, నవంబర్ 18, ప్రభాతవార్త :** ఐపీపీబీ ఆరంభంతో.. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని ప్రజలకు బ్యాంకింగ్, ఆర్థిక సేవలను తపాలా శాఖ విస్తృతం చేయనుంది. ప్రస్తుతం ఉన్న బ్యాంకుల నెట్‌వర్క్ కంటే 2.5 రెట్లు అధికంగా ఐపీపీబీ శాఖలు ఉండబోతున్నాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న పోస్ట్‌మేన్ లు బ్యాకింగ్ సేవలను ఇంటి వద్దకు చేర్చనున్నారు. కర్నూలు జిల్లా తపాలా శాఖ సూపరిండెంట్ జి జనార్ధన్ రెడ్డి ఆదేశాను సారం పట్టణ గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు సులభతర పద్ధతిలో ఐపిపిబి అకౌంటు (ఆధార్ అనుసంధానంతో) అకౌంటు తెరవనున్నట్టు కర్నూల్ ఈస్ట్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ స్వామి నాయక్ తెలియ జేశారు. జిల్లాలోని పోస్టల్ సిబ్బంది ఈనెల ఆఖరి వరకు పోస్టల్ పేమెంట్ బ్యాంక్ అకౌంట్స్ ప్రతి గ్రామంలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి ఆధార్ అనుసంధానంతో ఐపిపిబి అకౌంట్స్ తెరవ నుంది. దీనివల్ల ప్రభుత్వ పథకాలు, ఏఇతర ఆర్థిక లావాదేవీలకు సంబంధించి ఖాతా దారులకు సులభతరం చేయనుందని స్వామి నాయక్ తెలిపారు.



# నాయకత్వ పెంపుపై ఎంఈఓలకు, హెచ్ఎంలకు ఆరురోజుల శిక్షణ



**కర్నూలు విద్య, నవంబర్ 18, ప్రభాతవార్త:**
నాయకత్వ పెంపుపై మండల విద్యాధికారులకు, ఉన్నత పాఠశాలల హెచ్ఎంలకు, ఆరు రోజుల శిక్షణా కార్యక్రమం రాఘవేంద్ర బిఈడి కళాశాల నన్నూరు టోల్‌ప్లాజా వద్ద నిర్వహించారు. కర్నూలు, కడప, నంద్యాల జిల్లాల నుండి మండల విద్యాధికారులు, హెచ్ఎంలు సమగ్రశిక్షా ప్రాజెక్టు డైరెక్టర్ అమరావతి వారి అదేశాల మేరకు ఆరు రోజుల నాయకత్వ లక్షణాలపై శిక్షణ కార్య క్రమం సైకిల్-2 రెండోవబ్యాచ్ మొదటి రోజు శిక్షణ కార్యక్రమం కడప రీజినల్ జాయింట్ డైరెక్టర్ కె శామ్యూల్ ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో మూడు జిల్లాల నుండి కార్య క్రమానికి వచ్చిన శిక్షాణార్థులకు మొదటి రోజు ఆర్జేడి ప్రసంగిస్తు ఈకార్యక్రమం ద్వారా నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోని విద్యార్థులకు సర్వతోముఖాభివృద్ధికి పాటుపడాలని ప్రధానోపాధ్యాయులు మంచి నాయకులను తమ పాఠశాలలో విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. సమగ్ర శిక్ష అసిస్టెంట్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ రఫీ మాట్లాడుతూ దేశ భవిష్యత్తుకు పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు పునాదులు పడాలని ఆ మహత్తర కార్య క్రమం ప్రధానోపాధ్యాయులపై ఉందన్నారు.

# చిన్నారిపై లైంగికదాడి బాధకరం



**- జిల్లా విద్యాశాఖాధికారి**

**చాగలమర్రి, నవంబర్ 18, ప్రభాతవార్త :**
చిన్నారిపై లైంగిక దాడి జరగడం బాదకరమని నంద్యాల జిల్లా విద్యాశాఖాధికారి జనార్థన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవరం అత్యాచారయత్నం చోటుచేసుకున్న చాగలమర్రి పట్టణంలోని శ్రీరాఘవేంద్ర పాఠశాలను సందర్శించారు. ఈ సందర్బంగా డిఈఓ మాట్లాడుతూ పాఠశాలలో చిన్నారిపై లైంగిక దాడి జరగడం శోచనీయమన్నారు. విద్యార్థులు ఇలాంటి సంఘటనలకు పాల్పడి తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవడం సరికాదన్నారు. పాఠశాల యాజమాన్యం ఉపాద్యాయులతో చిన్నారి తల్లిదండ్రులతో పూర్తిస్థాయిలో విచారణ చేస్తామన్నారు. పోలీస్ అధికారులను కలిసి జరిగిన సంఘటనపై వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈసంఘటనకు పాల్పడిన విద్యార్థులను కూడ విచారిస్తామని వాస్తవాలు తెలుసుకొని విద్యార్థులకు అన్యాయంజరగకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. అత్యాచారయత్నం సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేసి నివేదికలను జిల్లా కలెక్టరు, విద్యాశాఖ కమిషనర్‌కు అందజేస్తామన్నారు. మండల కేంద్రంలో ఇంత జరుగుతుండగా జిల్లా అధికారులు వచ్చేవరకు స్థానిక ఎంఈఓ పాఠశాల వైపు కన్నెత్తిచూడకపోవడంఓ దారుణమని పర్యవేక్షించాల్సిన అధికారులే ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిఈఓకు ఫిర్యాదుచేశారు. కార్య క్రమంలో ఎంఈఓలు అనురాధ, నయాంతుల్లా, సిఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉమెన్స్ సేఫ్టీ పై అవగాహన

**కర్నూలు, నవంబర్ 18, ప్రభాతవార్త :**
కర్నూలు నగరంలోని చాంద్ వోకేషనల్ జూనియర్ మహిళా కళాశాలలో ఉమెన్స్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమం జరిగింది. సోమవారం ఉదయం కళాశాల ప్రాంగణంలో ఉమెన్ సేఫ్టీ, సైబర్ క్రైమ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, డ్రగ్స్ తదితర విషయాలపై అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ రంజిత్ భాష, ఎస్పీ బిందు మాధవ్, ఐసిడిఎస్ పిడి వెంకటలక్ష్మి సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ప్రధానంగా బాల్యవివాహాలకు సంబంధించి అవగాహన కల్పించారు. అదేవిధంగా వన్ స్టాప్ సెంటర్ సర్వీస్ ల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సై నిర్మలమ్మ. వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ మేరీస్వర్లత, ఏఎస్ఐ శ్రీనివాసులు, కౌన్సిలర్ సునీత, కళాశాల ప్రిన్సిపల్ రుక్మిణి దేవి మరియు సిబ్బంది పాల్గొన్నారు



# అపార్ ఐడి జనరేషన్ పూర్తి చేయండి

**: ఉపాధి పనుల లక్ష్యాన్ని సాధించాలి**
**: రీ సర్వే అర్జీలను.. పరిష్కరించాలి**
**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు, నవంబర్ 18, ప్రభాతవార్త :**
అపార్ ఐడి జనరేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విద్యాశాఖాధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ నుండి అపార్ ఐడి కార్డుల జనరేషన్, హౌసింగ్, ఉపాధి హామీ, పిజిఆర్ఎస్, రీ సర్వే, ఎంఎస్ఎంఈ అంశాలపై స్పెషల్ ఆఫీసర్లు, జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమీక్షలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ అపార్ ఐడి జనరేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ..రాష్ట్రంలో ఎక్కువ విద్యార్థులు ఉన్న జిల్లా మన జిల్లా అని తెలిపారు.. ఇప్పటి వరకు 66 శాతం అపార్ ఐడి జనరేషన్ అయిందని, మిగిలిన ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హౌసింగ్ కు ఈ వారంలో 76 ఇళ్లు పూర్తి చేశారని, గత రెండు నెలల్లో 572 ఇళ్లు పూర్తి అయ్యాయని, 1270 స్టేజ్ కన్వర్షన్ లు అయ్యాయని కలెక్టర్ తెలిపారు.. ఇది మంచి ప్రోగ్రెస్ అయినప్పటికీ, ఇళ్ళ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి నెలా వెయ్యి ఇళ్ళ నిర్మాణం పూర్తి కావాలన్నారు.. ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించి కూలీలకు విరివిగా పనులు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు..ఇప్పటి నుండి మార్చ్ నెలాఖరు వరకు పనులు కల్పించడంలో పూర్తి దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు... ఆదోని, ఎమ్మిగనూరు, గోనేగండ్ల, మద్దికెర మండలాలు ఉపాధి కల్పించడం లో వెనుకబడి ఉన్నాయని, వచ్చే వారం నుండి ప్రోగ్రెస్ చూపించకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో ఫీల్డ్ అసిస్టెంట్ పోస్ట్ లు ఎక్కడా ఖాళీలు ఉండకూడదన్నారు... జీఎస్డబ్ల్యూఎస్ కి సంబంధించి ప్రతి ఇంటి ఫోటో ను తీసి జియో కో ఆర్డినేట్స్ క్యాప్చర్ చేయాల్సి ఉందన్నారు.. ఇందులో 49 శాతం మాత్రమే పురోగతి సాధించామని కలెక్టర్ పేర్కొన్నారు.. జిల్లాలో రీ సర్వే కి సంబంధించి గ్రామ సభలు అన్నీ పూర్తి అయ్యాయని, 18 వేల 600 వరకు పిటిషన్ లు వచ్చాయన్నారు. ఇందులో ఎక్కువగా ఎక్స్ టెంట్ వేరియేషన్, బౌండరీ వేరియేషన్, జాయింట్ ఎల్పీఎం, క్లాసిఫికేషన్ పై ఎక్కువ అర్జీలు వచ్చాయని కలెక్టర్ పేర్కొన్నారు.. రీ సర్వే అర్జీల ను డిసెంబర్ 31 లోపు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. బి. నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, హౌసింగ్ పీడీ చిరంజీవి, జడ్పీ సీఈవో నాసర రెడ్డి పాల్గొన్నారు.

# సమస్యలపై విచారణ జరిపి పరిష్కరించే విదముగా చర్యలు




**నంద్యాల, నవంబరు 18, ప్రభాతవార్తప్రతినిధి**
సమస్యలపైవిచారణ జరిపి పరిష్కరం చట్ట పరిదిలో న్యాయం చేస్తామని జిల్లా యస్పి అదిరాజ్‌సింగ్ రాణా చెప్పారు. సోమవారం నంద్యాల బొమ్మల సత్రము వద్ద గల జిల్లా యస్పి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కర వేదిక (పబ్లిక్ గ్రీవెన్సు సిస్టం) కార్యక్రమం యస్పి నిర్వహించారు. ఇందులో 78 పిర్యాలు స్వీకరించారు. ఈ సందర్బమగూ ప్రజలు ఇచ్చిన పిర్యాదులపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి పరిష్కరించే విదముగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్టపరిదిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తోణమే పరిస్కారము చూపాలనరి పిర్యాదులను మళ్లీ పునరావృతము కాకుండా చూడాలని నిర్ణత గడువు లోపల పిర్యాదులను పరిస్కరించాలని పిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబందిత అదికారులతో చట్టపరిదిలో సమస్యలను సత్వరమే పరిస్కారించాలని అదేశించారు. ఈ ప్రజా పిర్యాదుల పరిష్కర వ్యవస్థ కార్యక్రమంలో సివిల్ తగాదాలు, కుటుంబ కలహాలు, అత్తారింటి వేదింపులు ఉద్యోగం ఇప్పిస్తామని మోసాలు అన్నదమ్ముల అస్థిపంపకాలలో మనస్పర్థలు మొదలగునవి ఉన్నాయి. పిర్యాదుల్లో బాగంగా బేతంచెర్ల మండల మద్దారం గ్రామంహై స్కూలు నందు పని చచేయుచున్న బలరాముడు అనే వ్యక్తి ప్రభుత్వం ఉద్యోగము ఇప్పిస్తానని 280000 రూపాయలు తీసుకుని ఉద్యోగం ఇప్పింకుండా డబ్బులు తిరగి ఇవ్వకుండా మోసం చేసినాడు అని నాకు న్యాయం చయండిని గోస్పాడు గ్రామానికి చెందిన యంబాలకృష్ణ జిల్లా యస్పికి పిర్యాదు చేశాడు. అలాగే నాకు వివాహం జరిగి ఐదు సంవత్సరాలు అయినది. నాభర్త వేరేఅమెతో అక్రమ సంబందము పెట్టుకుని అదరనపు కట్నము తీసుకురావాలని మానసికంగా హింసిస్తున్నాడని నాకు న్యాయం చేమండిని తమ్ములూరు గ్రామానికి చెందిన మేర్సీ పరిమళ జిల్లా యస్పికి మొరపెట్టారు. నంద్యాల పట్టణ యల్ఐసి ఆఫీసు వెనుక నివాసము ఉంటున్న బండి మనోహరు(చిన్న రంగస్వామి) అను వ్యఇక్త మా అమ్మ దగ్గర రూ 40000 అప్పు తీసుకుని తిరిగి ఇవ్వకుండ ఉద్దేశ్యపూర్వకముగా డబ్బులు తిరిగి ఇవ్వకూడదనే నా ఫోన్ బ్లాక్ లిస్టులో పెట్టి మోసం చేస్తున్నాడని మాకు న్యాయం చేయండీ అంటు గడివేముల మండలం చిందుకూరు గ్రామానిక చెందిన పెరుమాళ్ల రమణయ్య యస్‌పికి పిర్యాదు చేశాడు. సుండిపసేట గ్రామానిక చెందిన విట్టల్‌రావు, సంజయ్‌రెడ్డి అనిల్‌కుమారు అను వ్యక్తులు ఉద్యోగం ఇప్పిస్తామని నా దగ్గర రూ 821000 డుబ్బులు తీసుకుని ఉద్యోగము ఇప్పంచకుండా డబ్బులు ఇవ్వకుండా నన్ను మానసిక క్షోభకు గురి చేస్తున్నాడి మొరపెట్టారు. ఈ కార్యక్రమంలో అదనపు యస్పి యుందర్‌బాబు పాల్గొన్నారు.

# సమాజంలో మార్పు తీసుకువచ్చేందుకు భక్త కనకదాస చేసిన కృషి మరువలేనిది

**- రాష్ట్ర మంత్రి టీజీ భరత్**



**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 18, ప్రభాతవార్త:**
సమాజంలో మార్పు తీసుకువచ్చేందుకు భక్త కనకదాస చేసిన కృషి మరువలేనిదని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కనకదాస జయంతి సందర్బంగా అమరావతిలోని అసెంబ్లీ హాలులో ఆయన చిత్రపటానికి పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలలో కలిసి టీజీ భరత్ పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కర్నాటకలో జన్మించిన గురు కనకదాస రాయలసీమలోను కుల వ్యవస్థ అసమానతలపై చైతన్యం తీసుకువచ్చారని చెప్పారు. భక్తిమార్గంలో ఆయన చేసిన బోధనలు నేటికి అనుసరణీయం అన్నారు. గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రను నేటి తరం యువత తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# సుండిపెంట గుండేపోటు మరణాలపై కలేక్టర్‌కు వినతి




**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్18, ప్రబాతవార్త**
నంద్యాల జిల్లా శ్రీశైలం నియేజకవర్గం శ్రీశైలమండలం సుండిపెంట గ్రామంలో ఇటివలికాలంలో గుండేపోటు మరణాలతో కాలనీ వాసులు మృత్యువాత పడిన క్రమంలో సుండిపెంట వాసులకు వైద్య సహయం సరిగాలేదని సోమవారంనాడు నంధ్యాల జిల్లా కలేక్టర్ రాజకుమారి గణియాకు ప్రజాస్పందన కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్ లైఫ్ ప్రజాప ంథా జిల్లా నాయకుడు వై.అశీర్వాదం స్వయాన కలసి వినతిపత్రంను అందజేసారు. నల్లమల్లకు నట్టడవిలో సుండిపెంట గ్రామం ఉందని ఈ దట్టమైన ప్రాంతంలో నివసముండే చెంచులు కూడా సుండిపెంట వైధ్యశాలకు వైద్యం కోసం రావడం జరుగుతుందని తెలిపారు. ఇటివలి కాలంలో స్థానికులు గుండేపోటుతో మృత్యువాత పడ్డారని సుండిపెంట వైధ్యశాలకు వైధ్యం కోస ం వెళితే అక్కడ గుండేపోటుకు సంబందిచిన డాక్టర్లు లేకపోవడం, అందుకు సంబందించిన సూది, మందులు లేకపోవడంతో ప్రజల ప్రాణాలు గాలిల్లో కలిసిపోతున్నాయని వివరించారు. వైధ్యశాలలో ఉన్నా డాక్టర్లు వైధ్యం కోసం వచ్చిన రోగులను ఇతర ప్రాంతాలకు వెళ్లమని సూచించడం జరుగుతుందని తెలిపారు. ఈ నేథధ్యాంలోనే నిరుపేదలైన వారు వెరే ప్రాంతాలకు వేళ్లడానికి కనీసం వాహన ఖర్చులకు కూడా నగదు లేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. సుండిపెంట వైధ్యశాలకు గుండేపోటుకు సంబందించిన అనుభవం కలిగిన వైధ్యులను నియమించాలని, అందుకు సంబందించిన మంచి సూది, మందులను సరఫరా చేయాలని, సూదూర ప్రాంతాలకు రోగులను తీసుకుపోయే విధంగా క్రొత్తగా అంబులేన్స్ సౌకర్యం కల్పించాని, ప్రజల ఆరోగ్యంపై దృష్టి సారించాలని, వైధ్యశాలలో తిష్టవెసుకున్న సమస్యలను పరిస్కారం చూపాలని, వైద్యం సహయం అందరికి అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్బంగా స్పందించిన జిల్లా డి.యం.ఆడ్ డి.హెచ్.ఓ త్వరలోనే సమస్యల పరిస్కారంకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# మరుగుదొడ్ల మరమ్మత్తులకు తక్షణమే చర్యలు చేపట్టండి

**- జిల్లా కలెక్టరు రాజకుమారి**



**నంద్యాల, నవంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:**
ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని పురష్కరించుకొని క్షేత్రస్థాయిలో ఉన్న మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా చేపట్టడంతోపాటు ప్రభుత్వ కార్యాలయాల భవనాల్లో ఉన్న మరుగుదొడ్లపై ప్రత్యేక దృష్టి పెట్టి మరమ్మత్తులు చేయించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులు అదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజాఫిర్యాదుల స్వీకరణలో భాగంగా మరుగుదొడ్ల నిర్వహణపై కార్యచరణ ప్రణాళికను రూపొందించి ఈమేరకు చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశా నిర్ధేశం చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా చేపట్టడంతో పాటు పబ్లిక్ ప్రైవేట్ సెక్టార్‌లలో ఉన్న టాయిలెట్లపై శ్రద్దపెట్టి మరమ్మత్తులు చేయించాలని అదేశించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల కమ్యూనిటి నిర్వహణను సక్రమంగా చేపట్టి పారిశుద్ధ్యచర్యలు ముమ్మరం చేయాలన్నారు. గ్రామ, మండల, డివిజన్‌స్థాయిలలో మూడు ఉత్తమ మరుగు దొడ్లు ఎంపిక చేసి ఉత్తమ పారిశుద్ధ్యకార్మికులను గుర్తించి అవార్డులు బహు కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. తన అకస్మిక పర్యటనలో మరుగుదొడ్ల నిర్వహణను పర్యవేక్షిస్తానని ఇందుకు సంబందించి నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావివ్వకుండా మరమ్మత్తు నిర్వహణ పక్కాగా చేపట్టాల న్నారు. అంతకు ముందు ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ మనోహర్ మరుగుదొడ్ల మరమ్మత్తుల కార్యచరణ ప్రణాళికలో చేపట్టాల్సిన అంశాలపై చర్చించారు.

# ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఉన్నట్లా.. లేనట్లా..!

- ఆలూరు మండలంలో కలుషిత ఆహారం ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌కు కనిపించదా
- ఆహార భద్రత పై ఇప్పటి వరకు ఎలాంటి తనిఖీలు చేయని ఫుడ్ ఇన్‌స్పెక్టర్
- ఏడాదిలోనే పదుల సంఖ్యలో కేసులు
- హోటళ్లు ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లల్లో నాసిరకమైన వంటలతో మనుషులకు ప్రాణహాని
- ప్రజలు పలుమార్లు ఫోన్‌చేసిన స్పందించని ఫుడ్ ఇన్‌స్పెక్టర్

**ఆలూరు మండలంలో హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లల్లో కల్తీ నూనెతోపాటు ఎక్స్‌పైరీ డేట్ అయిపోయిన ఇడ్లీ రవ్వ, గోధుమ పిండి ఇలాంటి వాటితోపాటు రాత్రి మిగిలిపోయిన బజ్జీలు, వడలు వాటితోనే ఉదయం టిఫిన్‌కు చెట్నీ తయారుచేసి వినియోగదారులకు అందిస్తున్నారు. దీంతో దీన్ని తిన్నవారు అల్సర్, గ్యాస్ట్రిక్ సమస్యలతో అల్లాడిపోతున్నట్లు ప్రజలు తెలుపుతున్నారు. అలాగే మండలంలో అడ్డగోలుగా నాన్‌వెజ్ ఆహార పదార్థాలను రోడ్ల పై విక్రయిస్తున్నా వాటి పై ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏడాది గడుస్తున్నా పలుమార్లు ఫిర్యాదులు చేసినా తనిఖీకి ఈరోజు రేపు వస్తామంటూ కాలయాపన చేస్తుండడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.**

**ఆలూరు రూరల్, నవంబర్18, ప్రభాతవార్త:**
ఆలూరు చెక్‌పోస్ట్ నుండి బస్టాండ్ వరకు నేషనల్ హైవే 167 పనులు జరుగుతుండడంతో రోడ్డు మీద ఉన్నటువంటి హోటళ్లు తినుబండారాల పై ఎలాంటి సేఫ్టీ ఏర్పాటు చేయకపోవడంతో వాహనాల వెలుతుండడంతో దుమ్ము, ధూళి వాటి పై చేరి రోగాలబారిన పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తునా న్నరు. అలాగే ఫుట్‌పాత్‌ల పై నిర్వహిస్తున్న గోబి, పానీపూరి, ఫ్రైడ్ రైస్ వంటి వాటిని సాయంత్రం సమయంలో తల్లిదండ్రులు వారి పిల్లలకు తినిపిస్తుండడంతో పిల్లలకు మోషన్స్, స్టామక్ ప్రాబ్లమ్స్ వస్తుండడంతో గమనించిన తల్లి దండ్రులు డాక్టర్ వద్దకు తీసుకువెళ్లి చూపించగా పిల్లలకు ఫుడ్ ఇన్‌ఫెక్షన్ అయిందని వెంటనే మెరుగైన వైద్యం కోసం బళ్లారి, కర్నూలుకు తీసుకువెళ్లాలని సూచిస్తుండడంతో తల్లిదండ్రుల్లో ఆందోళన మొదలైంది. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా అధికారులు తనిఖీలు చేసి కలుషిత ఆహారం సరఫరా చేసే హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**చట్టం ఏమి చెబుతోంది :** దేశంలో 1954లో ఆహార కల్తీ నిరోధక చట్టాన్ని ప్రవేశపెట్టారు. ఆహార భద్రత ప్రమాణాల చట్టం(ఎఫ్ఎస్ఎస్) 2006లో పార్లమెంట్‌లో ఆమోదించింది. ఈ చట్టంలో సెక్షన్ 26 ప్రకారం నాణ్యత ప్రమాణాలు లేని సామాగ్రిని ఆహారంలో వాడరాదని, కలుషితం చేసిన ఆహారాన్ని నిల్వ చేయడం, విక్రయించడం, పంపిణీ చేయడం వంటివి చేయరాదు. ఇలాంటి చట్టం బలంగా ఉన్నప్పటికి పర్యవేక్షించే అధికారులు, సిబ్బంది కొరత, అధికారుల అవినీతి తదితర కారణాలతో యాజమాన్యాలు నిబంధనలు పాటించడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.